
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 26, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## భూభారతిపై రైతులకు సంపూర్ణ అవగాహన



కలెక్టర్ పమేలా సత్పతి

16లో..

2లో..



## కాల్పులు ఆపండి..

# శాంతి చర్చలకు మేము సిద్ధం..

### మావోయిస్టు నేత రూపేష్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, గిరిజనులను కాల్చి చంపుతున్నారని, తక్షణమే కాల్పులు ఆపాలని కర్ర గుట్ట నుండి పోలీసు బలగాలు వైదోలగాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) నార్త్-వేస్ట్ సబ్ జోనల్ భ్యూరో కార్యదర్శి రూపేష్ శుక్రవారం విలేకరులకు పంపిన లేఖలో పాలక ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు. శాంతి చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కావాలని, అందరు కోరుకుంటున్నారని, శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ ఎప్పుడు సిద్దంగానే ఉందని, శాంతి చర్చలకు సంబందించి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఇప్పటికే లేఖలు..

జారీ చేయడం జరిగిందని జోనల్ భ్యూరో కార్యదర్శి రూపేష్ తన లేఖలో పేర్కొన్నారు. విశ్వాసరాహిత్యాన్ని తొలగించేందుకు మా పార్టీ వైపు నుంచి నిరంతరం ప్రయాత్నలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఉద్దేశం వేరేలా కనిపిస్తుందని రూపేష్ తన లేఖలో ఆరోపించారు. శాంతి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించే అవకావం ఉన్నప్పటికి అనిచివేత, హింసాకాండ ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దీని మూలంగా బీజాపూర్, తెలంగాణ సరిహద్దుల్లో భారీ సైనిక అపరేషన్ మూడు రోజుల క్రితమే ప్రారంభమైందని, ఈ ప్రచారాన్ని వెంటనే ఆపాలని, భద్రత బలగాలను ఉప సంహరించుకోవాలని రూపేష్ తన లేఖలో విజ్ఞప్తి చేసారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించే మార్గాన్ని అనుసరించి, అనుకూల వాతవారణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని రూపేష్ లేఖలో విన్నవించారు.





## సారీ నాన్న..

# నాకు బతకాలని లేదు

2023లో వివాహం ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు

నా కొడుకు జాగ్రత్త అంటూ ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగిని అద్దంపై రాసి ఆపై ఆత్మహత్య

పలువురిని కంటతడి పెట్టించిన సంఘటన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా కేంద్రం లోని పోచమ్మ వాడకు చెందిన టెకీ ప్రసన్న లక్ష్మి బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది చేసుకుంది. ఆత్మహత్యకు ముందు ప్రసన్న లక్ష్మి అద్దంపై తనకు బ్రతకాలని లేదని, తన కొడుకును అత్తమామలకు ఇవ్వకుండా మీరే జాగ్రత్తగా చూసుకోండి నాన్న అంటూ రాసింది. ప్రసన్న లక్ష్మిని వెల్గటూర్ మండలం రామునూరి గ్రామానికి చెందిన గాంధారి తిరుపతికి 2023 లో వివాహం జరిగింది. భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు కాగా సంవత్సరం క్రితం బాబు పుట్టడంతో ప్రసన్నలక్ష్మి ఉద్యోగం మానేసింది.

5లో..



16లో..

## శాతవాహన యూనివర్సిటీలో

# మరో అగ్ని ప్రమాదం

### అగ్నికి ఆహుతైన జవాబుపత్రాలు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం మరో అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో ఫైర్ సిబ్బంది సకాలంలో మంటలు ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. అయితే శుక్రవారం ఉదయం మరోసారి యూనివర్సిటీ భవనంలో మంటలు చెలరేగాయి.



## మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో

# సమన్వయంతో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

**గ్రామాలలో గంజాయిపై సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ..

16లో..

# కాల్పులు ఆపండి.. శాంతి చర్చలకు మేము సిద్ధం.. : మావోయిస్టు నేత రూపేష్


కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)
నార్త్-వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో
పత్రికా ప్రకటన

మొదటి పేజీ తరువాయి..

ఈ శాంతి చర్చల మార్గం సానుకూల ఫలితాలను ఇస్తుందని, తూపాకీతో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కగార్ సైనిక ప్రచారాన్ని ఒక నెల రోజుల పాటు వాయిదా వేయాలని మావోయిస్టు పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సానుకూల స్పందన కోసం ఎదురుచూస్తామని మావోయిస్టు నేత రూపేష్ తన లేఖలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

**ఒక మావోయిస్టు పార్టీ చర్చలకు విజ్ఞప్తి..**
**మరో పక్క ఆపరేషన్‌కు రంగం సిద్ధం..**

తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో 200కిలోమీటర్ల పొడువున ఉన్న కర్ర గుట్టల్లో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర నాయకులు, ముఖ్య నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులు తలదాచుకున్నారన్న ఇంటలిజెన్స్ వర్గాల ఆదేశాలతో చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బలగాలు వేల సంఖ్యలో గత మూడు రోజులుగా కర్ర గుట్టను చుట్టుముట్టి, ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నారు. కర్రగుట్ట చుట్టూ మావోయిస్టులు గట్టి భద్రత ఏర్పాట్లు, కట్టుదిట్టమైన మూడెంచల వ్యవస్థ ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తుంది. వేల సంఖ్యలో మందుపాతరలు అమర్చినట్లు తెలుస్తుంది. పోలీసు బలగాలు గుట్టపైకి వెళ్లిపోయిన మావోయిస్టులు గుట్టపై ప్రాణ రక్షణకు బంకర్లు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తుంది. పోలీసుల గాలింపులో ఇప్పటికే నలుగురు మావోయిస్టులు మూడు రోజుల వ్యవధిలో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, భారీ ఎత్తున డంపు సైతం లభ్యమైనట్లు తెలుస్తుంది. డిఆర్జీ, ఎస్‌టిఎఫ్, సిఆర్‌పిఎఫ్, కోబ్రా, బస్తర్ ఫైటర్స్ చేపట్టిన ఈ జాయింట్ ఆపరేషన్ బస్తర్ రేంజ్ ఐజి పి సుందర్ రాజన్ నేతృత్వంలో కొనసాగుతున్నట్లు తెలియవచ్చింది. శుక్రవారం భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తుండగానే మావోయిస్టు పార్టీ నుండి శాంతి చర్చల కోసం లేఖలు విడుదల కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఆపరేషన్ హెడ్మాపై గురి..**

మావోయిస్టు పార్టీ మిలటరీ చీఫ్‌గా కార్యకలాపాలు కొనసాగిస్తున్న శిక్షణ సుశిక్షితుడైన హెడ్మా ఒకటోవ ప్లాటూన్‌ను, రెండోవ ప్లాటూన్‌లను వెంట పెట్టుకుని, కర్రగుట్టపై చేరుకున్నట్లు చత్తీస్‌ఘడ్ రాష్ట్ర పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు అధికారులకు కీలక సమాచారాన్ని అందించడంతో తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కర్రగుట్టపై మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు సాగుతున్నాయని, ఇప్పటికే ఘననీయంగా తగ్గిపోయాయని, పోలీస్ వర్గాలు అంచనాలు వేసినప్పటికి సంవత్సరాల తరబడి హెడ్మా కోసం గురి పెట్టి నాలుగు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం ఆపరేషన్ ఇంత వరకు హెడ్మా పోలీసు వలయాల నుండి తప్పించుకున్న సంఘటనలు కోకొల్లలు. కర్రగుట్టపై హెడ్మా పోలీసులకు ప్రత్యేక్షం కావడంతో చత్తీస్‌ఘడ్ భద్రత బలగాలు గుట్టలను చుట్టుముట్టినట్లు విశ్వాసనీయంగా తెలుస్తుంది. మిలటరీ ప్లాటూన్‌లను బదలాయించడంతో పాటు శిక్షణ సంబంధించిన వ్యవహారాలు చక్కబెట్టేందుకే హెడ్మా కర్రగుట్టపై డెన్ ఏర్పాటు చేసుకున్నట్లు పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. చత్తీస్‌ఘడ్ పోలీసులు, తెలంగాణ భద్రత బలగాలతో కలిసి కర్రగుట్టను ఆపరేషన్ చేయాలన్న సంకల్పంతో పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కర్రగుట్టపై ఇప్పటికే భద్రత బలగాలకు సంబంధించిన డ్రోన్‌లు, హెలికాప్టర్‌ల సహాయంతో కుంబింగ్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రింట్‌మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలను సైతం అటువైపుగా వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. గుట్టపై నుండి ఏ వైపు నుండైన కిందికి వస్తే, వారిని అడ్డుకునేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా వలయాలు ఏర్పాటు చేసుకున్నారు. మావోయిస్టులు గత నెలరోజులుగా శాంతి చర్చలకు తలగ్గొడంతో ప్రజాసంఘాలు, బంధుమిత్ర సంఘాలు, అభ్యుదయ సంఘాలు, మేధావి వర్గాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలుస్తుంది. ఆపరేషన్ కగార్‌లో భద్రత బలగాల దృష్టి అంత మావోయిస్టులు అగ్రనేత హెడ్మాపై గురి పెట్టినట్లు తెలుస్తుంది.

# శాతవాహన యూనివర్సిటీలో
# మరో అగ్ని ప్రమాదం



మొదటి పేజీ తరువాయి..

ఈ ప్రమాదంలో విద్యార్థులకు సంబంధించిన జవాబుపత్రాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలు ఆర్పివేశారు. 202223 విద్య సంవత్సరానికి సంబంధించిన జవాబు పత్రాలు కావడంతో ఎటువంటి నష్టం లేదని యూనివర్సిటీ సిబ్బంది తెలిపారు.

## తెనుగువారిపల్లెలో పోలీస్ అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



తెనుగువారి పల్లిలో స్థానిక పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ అవగాహన సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ, ఎండాకాలంలో రాత్రి సమయములో ఎక్కువగా దొంగతన లు జరిగే అవకాశం ఉంటుందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా, భవిష్యత్ పై దృష్టి పెట్టాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు కి దూరంగా ఉండాలని, వాటితో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైతే 100 కి డ యల్ చేయాలన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అంగన్ వాడి కేంద్రాలకు ఫ్యాన్ ల వితరన



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న రెండు అంగన్ వాడి కేంద్రాలకు మాజీ ఎంపీటీసీ సభ్యులు వొగ్గు నరసయ్య యాదవ్ శుక్రవారం సీలింగ్ ఫ్యాన్ లను అందించారు. అదే విధంగా ఇల్లంతకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులను ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్ల మరమ్మత్తుల కోసం సిమెంట్ బస్తాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వొగ్గు రమేష్ , చెలిమల కనకయ్య, అంగన్వాడి టీచర్లు ఒగ్గు విజయ ,బైరిఅరుణ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణి

వీర్నపల్లి ప్రభాతవార్త

పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుక కల్యాణ లక్ష్మి షాదీముబారక్ పథకమని ఏఎంసి చైర్మన్ రాములు నాయక్ శుక్రవారం రోజు మండలంలోని రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ గ్రామాల 25 మంది లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు స్థానిక ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్, సెస్ డైరెక్టర్ మల్లేశం,మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,ఏ ఎం సి డైరెక్టర్ చంద్రమోళి, భూక్య మదన్, జోగుల మంజుల,నందగిరి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, ఎం ఏ ఓ జయ మండల సేవదళ్ అధ్యక్షులు లక్కం బాబు లతో కలసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు కార్యక్రమంలో గజన్ లాల్,సామల్ల సతీష్,పని శివరామకృష్ణ,మండేపల్లి రవి,గుగులోతు లింగమూర్తి, ఇస్తరి,దేవరాజు



లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ సమీపంలోని శ్రీ ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం సుహాసినిలు నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది.నాల్గవ శుక్రవారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో వెలసిన మాతా ధన లక్ష్మి మ్రదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి త్ర సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన, లలిత సహస్ర నామాల స్తోత్ర పారాయణం మహిళలు భక్తులు భక్తి, శ్రద్ధలతో గావించారు. మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంల ఆశీర్వచనములతో సన్మానించారు. దేవాలయ సప్తమ బ్రహ్మోత్సవాలు మే 8 నుండి 12 వరకు ఐదు రోజుల పాటు జరుగుతాయని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వోద్నాల శ్రీనివాస్ తెలిపారు.

ప్రతి శుక్రవారం సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుపబడుతాయని,దీనికి ఎలాంటి రుసుము లేదని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చుతారని, రవాణా సౌకర్యం కలదనిఅధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వొద్నాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్.వడ్లగట్ట రాజదర్శర్కర్త భారతాల రాజాసాగర్,ఆలయ అర్చకులుబిలుకమక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వొద్నాల లత, సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతిలు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో చేసిన సేవే చిరస్థాయిగా గుర్తింపు

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉద్యోగులు ఉద్యో గంలో చేసిన సేవలే శిరస్థాయిగా గుర్తింపునిస్తాయని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ విరుపాక్షీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వాసం భీమయ్య సునీత ల పదవి విరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూపదవి విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,ఉపాధ్యాయ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

కరీంనగర్ క్రైమ్ ,ప్రభాత వార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో హాజరు ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించారు. కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజలతో మమేకం కావాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి ఒక ప్రత్యేక పోలీస్ సిబ్బందిని కేటాయించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కమీషనర్ తెలిపారు. ప్రతి నెలా వారికి సంబంధించిన తాజా సమాచారాన్ని సేకరించి రికార్డు చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఎస్సై వంశీకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు నీళ్ల ట్యాంక్ గోడ కూలి బాలిక మృతి

మానకొండూర్, ప్రభాతవా ర్త:

మండల పరిధిలోని చెంజర్ల గ్రామంలో గొల్లెన శైనీ శ్రీ (6) అనే బాలిక పై ప్రమాదవశాత్తు నీళ్ల ట్యాంక్ గోడకులి మృతి చెందినట్లు మానకొండూరు సీఐ సంజీవ్ శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంజర్ల గ్రామానికి చెందిన గోల్లెన సంతోష్ కు ఇద్దరు కూతుర్లు. పెద్ద కూతురు శై నిశ్రీ, భార్య, తండ్రి సంతోష్ కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్దకు వెళ్లి నీళ్ల ట్యాంక్ లో నీళ్లు నింపగా గోడ ప్రమాదవశాత్తు కూలి తన కూతురు శైని శ్రీ, పై పడంతో తల భాగం తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షలు చేపట్టగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## పెద్దపల్లి ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ..10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని . ఇంటిలో నివసించే ప్రజలే



నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 82 మంది కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ లబ్ధిదారులకు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందించారుఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, జగదీశ్వరరావు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి మండలం మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు మరియు సంబం ధిత అధికారులుపాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

## 32 తులాల బంగారం 10 లక్షల నగదు స్వాధీనం

## మీడియాకు వివరాలు వెల్లడించిన సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను వన్ టౌన్, టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి 32 తులాల బంగారు ఆభరణాలు 10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో సిపి గౌస్ ఆలం నిందితులను మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. టూ టౌన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఈ నెల 13న ఇంటి యజమానులు ఇంట్లో నిద్రిస్తుండగా ఓ నిందితుడు చొరబడి 35 వేల నగదు 17 తులాల బంగారు ఆభరణాలు అపహరించాడు.ఈ ఘట నపై కేసు నమోదు చేసిన పోలీసులు సిసి ఫుటేజ్‌ల ఆధారంగా నింది తుని ఆన వాళ్లు గుర్తించి వేట ప్రారం భించారు. ఈ క్రమంలో నిందితుడు శుక్రవారం పద్మానగర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు అతని వద్ద నుండి 10 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. పట్టుబడిన నిందితుడు నగరానికి చెందిన సుర రవి (35) గా గుర్తించారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో కూలి పనులు చేసుకుంటూ దురలవాట్లకు బానిసై చోరీలను ప్రవృత్తిగా ఎంచుకున్నాడు ఈ క్రమంలో గతంలో ఓసారి పట్టుబడగా జైలుకు కూడా వెళ్లి వచ్చిన రవి ఈ నెల 13న సప్తగిరి కాలనీలో దొంగతనానికి పాల్పడి 35 వేల నగదు 17 తులాల బంగారం ఎత్తుకెళ్లాడు. కొంత బంగారం అమ్మి విజయ వాడకు వెళ్లి జల్సాలు చేసిన రవి డబ్బులు అయిపోవడంతో తిరిగి కరీంనగర్కు రాగా టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్టాండ్ లో ప్రయాణికుల లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడు తున్న మరో నిందితున్ని వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. గత ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్ లో ఓ మహిళ బ్యాగులో నుండి నాలుగు తులాల బంగారం ఏప్రిల్ 8న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఓ వ్యక్తికి సంబంధించిన బ్యాగు నుండి 13 లక్షల నగదు మరొకటిలో ఓ మహిళ బ్యాగ్ నుండి 16 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనలో కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు రెండు నెలలుగా నిందితుని కోసం ఇన్స్పెక్టర్ కోటేశ్వర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపులు చేపట్టారు. సిసి ఫుటేజ్ ల ఆధారంగా నిందితుని ఆనవాళ్లు లభించడంతో శుక్రవారం ఉదయం కమాన్ చౌరస్తా వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముఖానికి మాస్కు ధరించి వచ్చిన వ్యక్తి పోలీసులను చూసి పరారయ్యు క్రమంలో అదుపులోకి తీసుకున్నారు నిందితుని విచారించగా చిగురుమామిడి మండలం నవాపేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి 47 గా గుర్తించారు. పూర్తిస్థాయిలో సంపత్ రెడ్డిని విచారించగా పై మూడు దొంగతనాలు చేసినట్లు అంగీకరించడంతో అతని వద్ద నుండి 15 తులాల బంగారు ఆభరణాలు 10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులు ఇద్దరినీ ఆయా పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలిస్తామని కమిషనర్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి వెంట ఏసిపి వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, కోటేశ్వర్, రమేష్, క్రైమ్ పార్టీ సిబ్బంది మల్లయ్య, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ కు యువకుడు మృతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

వడదెబ్బ తగిలి ఓ యువకుడు మృతి చెందిన విషాదకరమైన ఘటన తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన రెడ్డి రామచంద్రం(26) అనే యువకుడు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు అయితే ఏప్పటిలాగే నిన్న కూడా కూలి పనికి వెళ్లి సాయంత్రం వచ్చి ఒకసారిగా సొమ్మసిల్లిపోయాడు రాత్రి కావడంతో గ్రామంలో ఉన్న ఆర్ఎంపితో ప్రధమ చికిత్స చేపించారు కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు

# వడదెబ్బతో జీప్ డ్రైవర్ మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్న వొల్లాల వెంకన్న(58) అనే వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యముతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్న తరుణంలో మండుటెండలు ఎక్కువ అవడంతో వడదెబ్బ తట్టుకోలేక శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. మృత్తునికి భార్య ఒక కుమా రుడు ఉన్నారు. ఆరోగ్యం కోలుకుంటున్న తరుణంలో వడదెబ్బతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలోముని గిపోయారు. నిరుపేద అయిన డ్రైవర్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరారు.

# నేరాలు-దారుణాలు

## శాతవాహన యూనివర్సిటీలో మరో అగ్నిప్రమాదం

### -అగ్నికి ఆహుతయిన జవాబుపత్రాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం మరో అగ్నిప్రమాదం సంభవించింది.గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో ఫైర్ సిబ్బంది సకాలంలో మంటలు ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది.అయితే శుక్రవారం ఉదయం మరోసారి యూనివర్సిటీ భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో విద్యార్థులకు సంబంధించిన జవాబుపత్రాలు అగ్నికి ఆహుతయ్యాయి.ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలు ఆర్పివేశారు. 202223 విద్య సంవత్సరానికి సంబంధించిన జవాబు పత్రాలు కావడంతో ఎటువంటి నష్టం లేదని యూనివర్సిటీ సిబ్బంది తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న యువకుడి పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త:




గురువారం రోజున ఉదయం 08 గంటలకు రామంచ మోయ తుమ్మెద వాగు నుంచి ఎవరో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నట్టు పోలీస్ శాఖకు విశ్వసనీయ సమాచారం రావడం తో ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది దూస రాజశేఖర్, జి.అరవింద్ లు కొండాపూర్ గ్రామ శివారు నుంచి సరైన అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రామంచ గ్రామానికి చెందిన పైస అజయ్ అను యువకుడు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుక రవాణా చేస్తున్న అతడిని పట్టుకొని విచారణ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించనట్లు ఎస్సై తెలిపారు. పట్టుబడిట్రాక్టర్ నెంబర్ టిఎస్ 02యూడి 0702ట్రయలర్ నెంబర్ టీ ఎస్ 02యూడీ 0703 గల తాను రామంచ మోయ తుమ్మెద వాగు నుండి ఇసుక చోరీకి పాల్పడినట్లు తానే ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న అతనిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయనైనదని, చిగురుమామిడి మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినచో వారందరిపై చట్టప్రకారం చర్య తీసుకోబడునని ఎస్సై సందెబోయిన శ్రీనివాస్ తెలుపుతున్నారు. ఎక్కడైనా అక్రమ ఇసుక డంపింగ్ లు కనిపిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఎస్సై శ్రీనివాస్ కోరుతున్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న యువతీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఝాన్సీ 23 కరీంనగర్ లో ఉంటూ ప్రైవేట్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తుంది. గురువారం రాత్రి ఝాన్సీ సోదరి అశ్విని తండ్రి అయిన శంకర్‌కు ఫోన్ చేసి ఝాన్సీ ఏదో ఇంజక్షన్ తీసుకొని అపస్మారక స్థితిలో ఉందని తెలుపగా శంకర్ కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్కు బయలుదేరి వచ్చారు. అప్పటికే ఝాన్సీ మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో భద్రపరిచారు. ఈ విషయంపై ఝాన్సీ తో ఉంటున్న ఆమె స్నేహితులను ఏం జరిగిందని తెలుసుకునే ప్రయత్నం చేయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో జాన్సీ తండ్రి శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కూతురితో పాటు గదిలో ఉంటున్న అన్వేషణ అజయ్ అనే వ్యక్తి లపై తన కూతురు మరణం కు సంబంధం ఉందని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.

# భూ భారతితో సమస్యల పరిష్కారానికి చెక్

### తెలంగాణ ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ ఓ.ఆర్ చట్టం అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**కోరుట్ల, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం తో సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ చట్టంపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో తెలంగాణ భూ భారతి ఆర్వోఆర్ కొత్త చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదా బైనామ మోటివేషన్ రిజిస్ట్రేషన్ విరసత్తులు వివిధ రకాల పెండింగ్



పనుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి కోరుట్ల తహసిల్దార్ ఫారుక్, ఎంపీడీవో రామకృష్ణ అగ్రికల్చర్ అధికారి నాగమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలి

కోరుట్ల, ప్రభాతవార్త



టిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల సందర్భంగా వరంగల్ లో ఈనెల 21 నిర్వహించే రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో జనాలు తరలి రావాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని శివ సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సభను ఉద్దేశించి మాట్లాడనున్నారని ప్రతి ఒక్కరు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వెనుకబడి పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ 21వ వార్షికోత్సవం

భీమారం, ప్రభాత వార్త




భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 21 వార్షికోత్సవ వేడుకలు గురువారం రోజున సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పిల్లల ఆట పాటలతో పాఠశాల ప్రాంగణం మారు మోగింది.ప్రధానోపాధ్యాయులు పల్లికొండ గణేష్ మాట్లాడుతూ ప్రపంచం లో అన్నిటికన్నా ఉత్తమ మైనది ప్రతిమనిషి ఉన్నతంగా నిలిపేది విజ్ఞానం ఒక్కటేనన్నారు. ప్రతి విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా మార్చే క్రమంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థి జీవితంలో అనుకున్నది సాధిస్తాడని అన్నారు. లక్ష్య నిర్దేశం లో సంకల్పం ఆయుధమని, దానితో గెలిచే వరకు పోరాడాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భీమారం కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో గత 21 సంవత్సరాల క్రితం పాఠశాల ప్రారంభించడం అంటే మాములు విషయం కాదని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించిన పాఠశాల కరస్పాండెంట్ పల్లికొండ గణేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్ గౌడ్, దీశివీ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ అల్లె రాజేందర్, మాజీ లీశిగిది పల్లి అర్జున్, సాజిక కార్యకర్త గుగ్గిళ్ల రవిగౌడ్, వేణురావు మరియు పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతిచెందిన స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక చేయూత

**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ స్నేహితురాలు మృతి చెందడంతో వారు ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి ఆ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించారు ఈ మేరకు కాట్నపల్లి కి చెందిన శారదను లక్షేటి పేట మండలంలోని దోనబండ గ్రామానికి చెందిన వివాహంచేశారు అనారోగ్యంతో శారద మృతి చెందగా తమ స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు వారు 20వేల నగదును ఆ కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు

# సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన....

భీమారం, ప్రభాతవార్త;




భీమారం మండలంలోని మన్నెగూడెం శ్రీ సరస్వతి విద్యా మందిర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రోజున సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం తర్వాత పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం అనంతరం గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు బహుకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి విద్య పట్ల ఆసక్తిని పెంచుకొని జీవితంలో ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని, పుట్టి పెరిగిన గ్రామానికి విద్యాబుద్ధులు అందించిన ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొగిటి జగదీశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ రవీందర్ గ్రామ సీనియర్ వైద్యులు కటకం నరహరి, కటకం శ్రీనివాస్, గోనె రవి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన స్థానిక ఆర్ఎంపి సాంబారు జగదీష్ బాబు (44 )అనే వ్యక్తి జీవితం పై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం జగదీష్ బాబు వ్యక్తిగత మూడు సంవత్సరాల నుండి తీవ్రమైన మెడ నొప్పితో బాధపడుతుండగా నాలుగు నెలల క్రితం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించిన గాని మెడ నొప్పి తగ్గినందున, అట్టి ఆపరేషన్ కొరకు ఐదు లక్షల వరకు ఖర్చు అయ్యాయి. తన పిల్లలు పెరుగుతుండడంతో వారికి ఖర్చులు కూడా పెరుగుతుందని తాను బ్రతికుండి దండుగా అంటూ గత కొన్ని రోజుల నుండి మానసికంగా బాధపడుతూ జీవితం మీద విరక్తితో ఈరోజు మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో తన ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకోగా, గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య రూపతోపాటు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వివరించారు

## కోరుట్ల వార్త



# ఉగ్ర దాడిలో అమరులకు కొవ్వొత్తులతో నివాళి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త




ప్తహోల్గామ్ ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో రెయిన్బో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ లోని పహోల్గామ్ లో ఉగ్రవాదులు అక్కడికి వచ్చిన టూరిస్టులపై దాడి చేసి అతి కిరాతకంగా హతమార్చడం ఎంతో బాధాకరమని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు, అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ మృతి చెందిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బొద్దూరి హెరాల్డ్, ప్రిన్సిపాల్ సుహాసిని తో పాటు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పహోల్గం మృతులకు ఐఎంఎ నివాళి

కోరుట్ల, ప్రభాతవార్త




పహోల్గంలో మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ ఐఎంఎ, కెఎంఓజిఎస్ ఆధ్వర్యంలో స్థానిక సిటి స్కాన్ సెంటర్ వద్ద కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ పహోల్గం ఉగ్రవాదులు భారతీయులపై దాడులు చేయడం హేయమైన చర్యలు అన్నారు. ఇరాలి ఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనూప్ రావు, కటుకం జగదీశ్వర్, అన్వేష్, రవి కిరణ్, రమేష్ ఇంద్రనీల్, నరేష్, సంపత్, లక్ష్మీపతి, రాజేందర్, అనురాధ జగదీశ్వర్, జ్యోష్ణ, ప్రియాంక పాల్గొన్నారు.

# ఆస్పత్రిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్లలోని 100 పడకల ఆసుపత్రిలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికై బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి ఇచ్చిన 2 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది. ఆసుపత్రికి సంబంధించి పూర్తి స్టాఫ్ ను, పరికరాలను అందించాలని ఆరోగ్య శాఖ మంత్రినీ కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత లతోపాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు

# గ్రంథాలు విజ్ఞానాన్ని సముపార్జిస్తాయి

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారి ఆద్వర్యం లో జగిత్యాల పట్ట్నణ లోని మహిళ డిగ్రీ కళాశాల లోజగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలు విజ్ఞానాన్ని సముపార్జిస్తాయనీ. సాహిత్య వేత్తలు, రచయితలు చరిత్రను నేటి తరాలకు అందించడం అభినందనీయం అన్నారు. రచ యితల వల్లనే చరిత్ర భావితరాలకు అందు తుందని పెర్కొన్నారు జగిత్యాల జిల్లా సమగ్ర చరిత్ర అందరూ చదవాల్సి న అవసరం ఉందని, రచయితలను ప్రోత్స హించాల్సిన అవ సరం ఉందని అన్నారు. అంతకుముందు పహల్గాం ఉగ్ర మూకల చేతిలో మరణించిన వారికి సంఘీభావంగా మోనం వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఇ వో రాము, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి జె. చెన్నయ్య, మాజీ మున్సి పల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్ మణ్, గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సి లర్ చుక్క నవీన్, కార్యదర్శిడా. శ్రీలత ,ప్రిన్సి పాల్ రామకృష్ణ, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ మాజీ కౌన్సి లర్ తోట మల్లికార్జున్ నాయకులు ఒద్ది రామ్మోహన్ రావు, కత్రోజ్ గిరి, ములసపు మహేష్, చిట్ల మనోహర్, రవిశంకర్, శశి, ఏనుగుల రాజు, బాబీ, క్రాంతి రహీం, అధ్యాపకులు, విద్యా ర్థులు, తెలుగు భాషా సాహిత్య రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

# పహల్గం ముష్కర దాడి పై జగిత్యాల వాకర్స్ నిరసన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని వివేకానంద స్టేడియం, మునిసిపల్ పార్క్, ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మూకాశ్మీర్ పహల్గం లో పర్యాటకుల పై జరిగిన ముష్కర దాడిపై నిరసన చేపట్టారు. వాకర్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 500 బైక్స్ పై తహసీల్ చౌక్, కొత్తబాస్టాండ్, టవర్ క్లక్, గంజ్, హనుమాన్ వాడ మీదుగా పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేసారు. అంతకు ముందు వాకర్స్ తహసీల్ చౌక్ లో ఉగ్రవాద చర్యకు మృతి చెందిన వారికి సంతాపంగా 2 నిముషాలు మోనం పాటించారు. వాకర్స్ మాట్లాడుతూ పర్యాటకు ల పై పాశవిక దాడికి పాల్పడ్డ ఉగ్రవాధులను కఠినంగా శిక్షి ంచాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఒద్ది హరిచరణ్ రావు అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వరరావు గౌతంరెడ్డి గుండా సురేష్ పాత



సుధాకర్ మరియు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మరియు ప్రాథమిక సభ్యులు కొత్త ప్రభాకర్ ముప్పల రామచంద్రరావు గాజుల రాజేందర్, రేపెల్లే హరికృష్ణ, నేరెళ్ల వెంకన్న, సుధాకర్ రావు ఎర్ర నర్స య్య రవి శేఖర్ గౌడ్, గంగాధర్ రంగు రాజయ్య రమణారావు దాదాపు 600 మంది పైచిలుకు పాల్గొన్నారు

# బసవేశ్వర జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటుకమిటీ సభ్యులుగా గుంటి జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహాత్మ బసవేశ్వర జయంతిని ఈనెల 30 న అధికారికంగా జరుపాలని భావించి రాష్ట్ర ప్రభుత్వం 22 మందితో ఒక ఉత్స వ కమిటీని నియమించింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో, రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బసవ జయంతిని నిర్వహించేందుకు గాను ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని అందులో భాగంగానే ఉత్స వ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్స వ కమిటీ చైర్మన్ గా జాహిరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ తో పాటు జగిత్యాల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది గుంటి జగదీశ్వర్ తోపాటు 22 మందితో కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగదీశ్వర్ నియామకం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులుగా నియామకం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జాహిరాబాద్ ఎంపీ, కమిటీ చైర్మన్ సురేష్ శెట్కార్ కు జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నర్సింగ్ కళాశాలలో షీ టీం ఏ హెచ్ టి యు భరోసా టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలను అవగాహన కార్యక్రమం


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో గల నర్సి ంగ్ కళాశాలలో షీ టీం, ఏ హెచ్ టి యు భరోసా టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 87126 70783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, పై అవగాహన కల్పించారు. యొక్క కార్యక్రమంలో సిసిఎస్ ఎస్.ఐ రవీందర్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, భరోసా సిబ్బంది, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.

# జగిత్యాల బంద్ ప్రశాంతం

### స్వచ్ఛందంగా మూసివేసిన వ్యాపారులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




కాశ్మీర్ ఘటనకు నిరసనగా జగిత్యాలలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల పట్టణ బంద్ కు పిలుపునివ్వగా జగిత్యాలలో వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేశారు. బంద్ కు దాదాపు అన్ని దుకాణాలు మూసివేయగా, ఘటనకు నిరసనగా జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయమే భారీ ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ ఘటనకు నిరసనగా ఇచ్చిన పిలుపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు పర్యవేక్షి ంచారు. డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసుల మూసివేత. జమ్ము కాశ్మీర్ ఘటనకు నిరసనగా హిందూ సంస్థలు శుక్రవారం జగిత్యాల బంద్ కు పిలుపునివ్వగా, జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయం అనుబంధ డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు స్వచ్ఛందంగా తమ కార్యాలయం మూసి వేసి బంద్ లో పాల్గొన్నారు. అంతకుముందు అమరులైన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మోనం పాటించారు. డాక్యుమెంట్ రైటర్లు కడలి మోహన్ రావు, రాజారాం, రాజశేఖర్, రవి, వడ్డేపల్లి రవీందర్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం 36 వార్డుకు చెందిన నాయకులు గట్ల శ్రీనివాస్ తల్లి గట్ల వెంకటమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ మున్సి పల్ చైర్పర్సన్ లు అడువాల జ్యోతి లక్ష్ మణ్, గిరి నాగభూషణం, వార్డు నాయకులు తదితరులు ఉన్నారు.



## జగిత్యాల వార్త



# సారీ నాన్న.. నాకు బ్రతకాలని లేదు

### 2023లో వివాహం
### ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు
### నా కొడుకు జాగ్రత్త అంటూ ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగిని అద్దంపై రాసి ఆపై ఆత్మహత్య
### పలువురిని కంటతడి పెట్టిన సంఘటన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోని పోచమ్మ వాడ కు చెందిన టెకీ ప్రసన్న లక్షి ్మ బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది చేసుకుంది. ఆత్మహత్యకు ముందు ప్రసన్న లక్షి ్మ అద్దంపై తనకు బ్రతకాలని లేదని, తన కొడుకును అత్తమామలకు ఇవ్వకుండా మీరే జాగ్రత్తగా చూసుకోండి నాన్న అంటూ రాసింది. ప్రసన్న లక్షి ్మని వెల్గటూర్ మండలం రాముసూరి గ్రామానికి చెందిన గాంధారి తిరుపతికి 2023 లో వివాహం జరిగింది. భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు కాగా సంవత్స రం క్రితం బాబు పుట్టడంతో ప్రసన్నలక్షి ్మ ఉద్యోగం మానేసింది. ఇటీవల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలు సైతం ఘనంగా నిర్వహించారు. ఇటీవల జగిత్యాలలోని పుట్టింటికి వచ్చిన ప్రసన్న లక్షి ్మ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే గత కొంతకాలంగా భర్తతోపాటు అత్తమామలు ప్రసన్న లక్షి ్మని వేధింపులకు గురి చేస్తున్నట్లు బంధువులు ఆరోపించారు. దైవ దర్శనానికి తిరుపతి వెళ్లాల్సి ఉండగా ప్రసన్నలక్షి ్మ ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



అతి చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి ధైర్యంతో అక్కచెల్లెల అండదండలతో మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్రావుపేట గ్రామానికి చెందిన ఆకునూరి మీనాక్షి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రెండవ సంవత్స రం బైపిసి లో 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి హిమ్మత్రావుపేట గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చిన ఆకునూరి మీనాక్షిని గ్రామ తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మునుముందు పై చదువులకు కొరకు తన వంతుగా కృషి చేస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు. మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి హిమ్మత్రావు పేట గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో పేరు పొందేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునూరి మల్లయ్య, జగిత్యాల జిల్లా విజయ డైరీ చైర్మన్ ఆరె మల్లేశం, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి వద్ద నివాసం ఉంటున్న గొల్లపల్లి జగన్ గౌడ్(38) వడదెబ్బతో అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు జగన్ భార్య జల ఇద్దరు చిన్నారులు నిక్షిత శ్రీ నిత్య ఉన్నారు గత నాలుగు రోజుల క్రితం వడ దెబ్బ తగిలి అనారోగ్యం పాలవగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల రోదనలు మిన్నంటాయి

## మండలంలో జై బాపు,జై భీమ్ కార్యక్రమం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వేంపేట,చింతలపేట గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి,ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరిమహేందర్ రెడ్డి,వేంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా రెడ్డి, చింతలపేట గ్రామశాఖ అధ్యక్షుడు, మహిపాల్, యాదవ్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లూరి సురేందర్ రెడ్డి, గోపిడి ముత్యం, మాల,గోసంగి సంగా అధ్యక్షులు ఎర్ర మారుతి, గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పల్లి శేఖర్ గౌడ్, గోరుమంతుల ప్రవీణ్, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, తుమ్మల లింగారెడ్డి, గొల్ల సర్పంచ్, మాజీ ఎంపీటీసీ మాదరి భూమయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంటపర్తి శ్రీను, మారంపల్లి రమేష్, అల్లూరి సుకుమార్ రెడ్డి, ఏలేటి తిరుపతి, పందిరి శ్రీనివాస్, కొమ్ముల మహేందర్,చుక్కబొట్ల సుమన్, కుదురుపాక ముఖేష్, ముసుకు శంకర్ రెడ్డి,రావుట్ల నర్సయ్య ,నాయిని నారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి 8వ ర్యాంకు సాధించిన రుష్ద ఆఫీఫా ను సన్మానించిన గోవర్ధన్

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన రుష్ద ఆఫీషా. షేక్ సాజిద్, ఫాతిమా ల కూతురు రాష్ట్రంలో ఇంటర్మీడియట్ సెకండ్ యర్ 1000 గాను 983,మార్కులతో రాష్ట్రస్థాయిలో 8వ రాంక్ సాధించడంతో రుష్ద ఆపిఫాను శుక్రవారం వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మునుముందు పై చదువులు చదువుతూ తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చేలా ఉన్నత ఉద్యోగ సాధించేలా విద్యను అభ్యసించి ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అందే మారుతి బాపూజీ నాయకులు షేక్ అహ్మద్ కోరే రాజ్ కుమార్ సాజిద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమండ్ల నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోనీ స్థానిక భరతమాత కూడలి చలి వేంద్రాన్ని శుక్రవారం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎ లాల జలపతి రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలం దృష్ట కమల నారాయణ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు. పెరుమళ్ళ నారాయణ గౌడ్ స్మారకార్థం కొడుకు రాజేందర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిరిపురం రవీందర్ ముధం సత్యనారాయణ గౌడ్ సోమయ్య బండారి శివ, చిప్ప లక్ష్మణ్ లక్ష్మణ్ సత్యనారాయణ గౌడ్, ఎర్ర భూమయ్య రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఘటనను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



జమ్మూ, కాశ్మీర్లోని పెహల్గామ్ లో ఇటీవల జరిగిన అమానవీయ సంఘటనకు నిరసనగా శుక్రవారం మెట్పల్లిలోని మదీనా మజీద్ వద్ద బర్కత్పురా యూత్ ఆధ్వర్యంలో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు.ఈ మేరకు ముస్లిం మత పెద్ద ముఫ్తి అబుబాకర్ మాట్లాడుతూ.. జమ్మూ, కాశ్మీర్ లో జరిగిన ఘటన మమ్మల్ని ఎంతగానో బాధించిందని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొందరు తమ రాజకీయ స్వార్థం కోసం ముస్లింలను తూలనాడుతూ, అవమాన పరుస్తున్నారని ఇది తమనెంతో మానసిక క్షోభ కు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్లాంలో ఒక మనిషిని అకారణంగా చంపితే సమస్త మానవాళిని చంపినట్టు అని, ఏదైనా హాని కలిగించే వస్తువు రోడ్డుకు అడ్డంగా ఉంటే దాన్ని తొలగించాలని ఇస్లాం చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్కత్పుర యూత్ అధ్యక్షుడు కాజా అజీమ్, బర్కత్పుర సీనియర్లు మహ్మద్ రైస్, యూత్ ఉపాధ్యక్షులు మహ్మద్ సమీర్, మమ్మద్ వాసే, సిరాజ్, సలీం, రాశాద్, ఖాదీర్, జానీ, సమీర్, బాషా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కను సంరక్షించాలి

### కమిషనర్ మోహన్

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం రేగుంటలో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేసి (నారు) వేయడం జరుగుతుందని తెలిపిపారు నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను పరిశీలించి ఎండాకాలం దృశ్య మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపినారు నర్సరీలో ప్రతిరోజు మొక్కలకు నీరు పోయ వలెనని పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ఇంచార్జ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్,ముజీబ్, అనిల్,నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు

## దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### బిజెపి నాయకుడు కలువల శ్రీనివాసరెడ్డి

ప్రభాతవార్త ఎలిగేడు:

జమ్మూ కాశ్మీర్ పహల్గంలో విహారయాత్రకు వెళ్లిన భారతీయులపై ఉగ్రవాదులు దాడి చేసి విచక్షణ రైతంగా కాల్పులు జరిపి చంపిన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని బిజెపి నాయకుడు కలువల శ్రీనివాస్ రెడ్డి అన్నారు ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఎలిగేడు మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు నేరుగా భారత సైన్యంతో ఢీకొనలేని పిరికిపందలు దొంగచాటుగా దాడి చేయడం హేయమైనా చర్య అన్నారు అమాయక ప్రజలను పొట్టని పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచే వరకు ఆందోళనలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగుంట తిరుపతి గౌడ్ వంగ శ్రీకర్ కోడూరు శ్రీనివాస్ గుడుగుల మహేందర్ బ్రహ్మోజీ సంజీవ్ కుమార్ భూసారపు మహేష్ గౌడ్ చంద్రకారి శ్రీనివాసులతోపాటు హిందూ బంధువులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## ఉగ్రదాడిని నిరసిస్తూ మెట్‌పల్లిలో బంద్ ప్రశాంతం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో భారత పర్యాటకులపై ఉగ్రదాడిని నిరసిస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,సంఘీభావం తెలుపుతూ మెటుపల్లి పట్టణంలో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సంపూర్ణ బంద్ కు పిలుపు నివ్వగా..ప్రజలు,అన్ని పార్టీల నాయకులు, వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.ఈ సందర్భంగా వ్యాపారులు ఉదయం నుండి రాత్రి వరకు వ్యాపార సముదాయాలు బంద్ చేసి మద్దతు పలికారు.అలాగే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను పాత బస్టాండ్ వద్ద దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్,బిజెపి నాయకులు పోహర్ తుకారం,మగ్రి భాస్కర్,వేములవాడ రాజశేఖర్, బెజ్జరపు మురళి,ద్విజేంద్ర,గట్టడి విజయ్,సుఖేందర్ గౌడ్,బొడ్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం

మెట్ పల్లి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో శుక్రవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరుగుతుందన్నారు.అలాగే రేషన్ కార్డులో కొత్త పేర్ల నమోదు కొరకు అప్లై చేసుకున్న వారికి రేషన్ కార్డులు వచ్చినందున,స్థానిక మీ సేవ కేంద్రాల్లో సంప్రదించాలని, నూతన రేషన్ కార్డుల అప్లై కొరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తుందని,ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని,అర్హులందరికీ పథకాలు వర్తింప చేస్తామని,ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో తెలియజేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు.ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్,నాయకులు సుంకే ప్రసాద్,వార్డు ల ఇంచార్జి లు పెద్దగొండ నరేష్,బుర్ర మహేందర్, దేవులపల్లి శంకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

# భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝూముస్తాబాద్ లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్

*ముస్తాబాద్, ఏప్రిల్ 25 ప్రభాత వార్త*

భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష     ్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)!! చట్టం 2025పై అవగాహన సదస్సును ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని వివరించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి!! చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.!! భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి,!! కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా



అభ్యంతరాలు ఉంటే!! కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో!!అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూ సమస్యలు హద్దుల సమస్యలు రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన చట్టంలో జియో ట్యాగింగ్ తో.. అలాగే మ్యాప్ తో పాస్ పుస్తకాలను జారీ చేయనుందని వెల్లడించారు.దీంతో రైతులకు దారి సమస్య ఇతర ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు. అన్ని అర్హతలు ఉండి భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూభారతి చట్టంతో ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అర్హులందరూ చట్టాన్నిసద్వినియోగం చేసుకొని హక్కులను పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తహశీల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదంగా మారకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

### చిన్నచిన్న నిరక్ష్యాల్లు ప్రాణ నష్టానికి దారితీయవచ్చుజిల్లా ఎస్పీ బి గీతే మహేష్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ఈత సరదా విషాదంగా మారకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా బి గితే మహేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ  వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి     చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జారిగే అవకాశం ఉంటుందన్నారు. అందరూ  తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మా రకూడదని సూచించారు. ఈత రా నివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచి ంచారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని




సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు ఎవరు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అర్హులు ఎవరనే మీమాంసలో ప్రజలున్నారు.గ్రామాల్లో అనేక మంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారు. చిన్న పెంకుటిల్లు, రేకుల షెడ్లతో కాలం వెళ్ళదీస్తూ జీవిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తెలియక, అధికారులు అవగాహన కల్పించలేకపోవడముతో చోటా మోటా నాయకులను ఆశ్రయిస్తున్నారు. మండలానికి 803ఇండ్లు మంజూరి అయినట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో అర్హులైన ఆశావాహులు రోజు రోజు పెరుగుతున్నారు.ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను గ్రామాల్లో ఏర్పాటు చేసింది. కమిటీ తయారు చేసిన ఇందిరమ్మ అర్హులైన లిస్టు కూడా ఇప్పటికే అధికారుల వద్దకు చేరడముతో, తయారు చేసిన లిస్టులో అనర్హులు ఉన్నారని అర్హుల ఆరోపణ. మండలములోని వల్లంపట్ల గ్రామములో కొంత మంది అర్హులు లిస్టులో తమ పేర్లు లేవని శుక్రవారం వ్యక్తం ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అవకాశం కల్పించాలని అర్హులైన కొందరు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జక్కెనపెల్లి దీవెన, జక్కెనపెల్లి కవిత, గడిపే చంద్రకళ, కర్ల రాజనర్సు,జక్కెనపెల్లి శాంత, వనపర్తి ముత్తయ్య, మల్లమారి రామచంద్రం, వేములవాడ మల్లయ్య ఉన్నారు.

# ఉగ్రదాడులను ఖండించిన ముస్లిం మైనార్టీలు



*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో  ఉగ్రవాదుల చేతిలో బలైన అమాయక భారతీయులకు శాంతి కలగాలని మండల ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం సంతాపం తెలిపారు. వారి ఆత్మ  శాంతికి 5 నిముషాలు పాటు మౌనం పాటించారు.హిందూస్తాన్‌జిందాబాద్,వందే మాతరం అంటూ నినాదా లు చేశారు.ముస్లిం సోదరులు మాట్లాడుతూ దేశంలో అనేక  కులాలు, మతాలు ఉన్నా అందరం భారతీయులం అన్నారు. అందరం సోదర భావముతో జీవించాలని కోరారు. ఈ దేశంలో మతం పేరుతో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించాలను కోవడం చాలా దారుణం అన్నారు.ఈ  కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరుల నయిూమ్,సాదుల్,అజీమ్,ఫహీం, ఇమ్రాన్, అసిఫ్ రజా,అశ్వక్, బబ్లు,జావీద్, అభిద్, ఖధీర్, నవాబ్, ఖలీల్ మరియు గ్రామ,మండల మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో ఇరువురు వ్యక్తుల మృతి

*గంభీరావు పేట, ప్రభాతవార్త:*



అనుమానస్పద స్థితిలో ఇరువురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గజ సింగవరం గ్రామానికి చెందిన ఉల్లి శ్రీకాంత్ (36), చెరుకూరి రేఖ(26) వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఒకరు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, మరొకరు అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై ప్రేమానందం సంఘటన స్థలానికి వెళ్లి విచారిస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియ రాలేదు.

## రేపాకలో తీరనున్న లోవోల్టేజ్ సమస్య

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త:*

నేటి నుండి రేపాక ప్రజలకు విద్యుత్ కష్టాలు తీర నున్నాయి.గత కొద్ది రోజులుగా ఇండ్ల లోని లోవోల్టేజ్ సమస్యతో బాధ పడుతున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకురాగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం విద్యుత్ అధికారులు 3 లక్షల 60 వేల విలువ  గల 3 డి టి ఆర్ లను ఎస్సీ కాలనీలో బిగించారు.నిజామాబాద్  సి జి ఆర్ ఎఫ్ అధికారి వెంటనే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించినట్లు మాజీ ఎంపిటిసి క్యాత సుమలత మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది శ్రీనివాస్, రవి, కనకయ్య, గ్రామస్తులు మంకాళి మల్లయ్య,కొంకటి యాదగిరి,రాజత్నం,మాసం రోహిత్, రడం లక్ష్మణ్  పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు  కదిలిరావాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త:*

ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు ఉప్పెనలా కదిలి రావాలని మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 10 ఏండ్ల పాలనలో ప్రజలు సుఖంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రోజు కష్టాలే అన్నారు. అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్, 15 నెలల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఈ నెల 27 న గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం వరంగల్ తరలి రావాలని కార్యకర్తలను కోరారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సన్మానం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త:*

ఇటీవల విడుదలైన ఇంటర్  ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సహం, అధ్యాపకుల పట్టుదల కళాశాల ఫలితం అన్నారు.సాగర్ – 986/1000, ఉదయశ్రీ 918/100,మహాలక్షి ్మ 842/1000, వినయ్ 778/1000,అనిల్  635/1000విద్యార్థులు కళాశాల టాపర్ లుగా నిలిచారని అన్నారు.  విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉండాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానకొండూర్..దళితవాడల్లో పడకేసిన పారిశుధ్యం

**వెదజల్లుతున్న దుర్గంధం -దుర్వాసనతో కాలనీ ప్రజలు ఇబ్బందులు-పట్టించుకోని గ్రామ పాలన అధికారులు...**

మానకొండూర్, ప్రభాతవార్త:





మానకొండూరు మండల కేంద్రంలో ని దళితవాడల్లో ఎటు చూసినా చెత్తాచెదారం దర్శనమిస్తుంది. వాడల్లో కంపు కొడుతు మురికి కాలువల్లో నీరు చేరి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో కాలనీ ప్రజలకు రోగాలు ప్రభలు తాయేమోనని ఆందోళన చెందుతున్నారు. కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్న గ్రామ అధికారులు పట్టించుకోవడంలేదని దళిత కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. మానకొండూరు మండల కేంద్రంలోని ఆరోవ వార్డు, నాలుగవ వార్డు, పోస్ట్ ఆఫీస్ సమీపంలో మురికి కాల్వలు, రహదారి పక్కనే వేసిన ప్లాస్టిక్ సంచుల్లో చెత్త, అంతా పేర్కపోయి దుర్వాసన వెదజల్లుతుందని, దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీ ప్రజలను ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి, ప్రత్యేక అధికారికి పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపించారు. దళిత కాలనీలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుందని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగించక సుమారుగా రెండు మాసాలకు పైగా అవుతుందని తెలిపారు. దళితవాడలోని ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని కాలనీ ప్రజలు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి దళితవాడల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధాన్ని తొలగించి, దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ ను మురికి కాలువల్లో చల్లాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి సారు...మా దళిత వాడల్లో సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవని, ఇప్పటికైనా గ్రామ అధికారులు ప్రజల సమస్యలను జరంత పట్టించుకుని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ఆకస్మిక తనిఖీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలం వరి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోసహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోలుపై రైతులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి సత్వరమేతరలించాలన్నారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపులో వాహనాల కొరలేకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు. గతంలో 2 లారీ ఏజెన్సీలు ఉండేవని వాటిని ఇప్పుడు 5 ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల



తిరుపతి,నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, గంగాధర్, రాజాలింగం, శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు పరిష్కారం

**- పెండింగ్ సాదా బై నామాలకు భూభారతి తో పరిష్కారం**
**-కలెక్టర్ బి సత్యప్రసాద్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. భూభారతి అవగాహన చట్టం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆర్డీఓ మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. భూభారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ సాదా బైనమాల ద్వారా కొనుగోలు చేసిన భూములకు పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హైకోర్టు స్టే విధించింది అని సాదా బైనామా పరిష్కారం కోసం భూభారతి చట్టం పరిష్కారం చూపుతోందనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాదా బైనామ పట్ట లభిస్తుందని అన్నారు గచ్చిన 12 ఏళ్లలో సాదా బైనా మా భూములు అనుభవంలో ఉన్నవారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని భూభారతి చట్టం ద్వారా పక్కాగా భూ సర్వే హద్దులు నిర్ణయిస్తారని రైతులకు భూహక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చినా భూభారతి చట్టం పేద ప్రజల భూముల పరిష్కారం కు ఉపయోగపడుతుందని గ్రామాలలో హద్దుల గొడవలకు పరిష్కారం చూపుతోందని అన్నారు. గ్రామాలలో పంచాయతీరాజ్ అధికారుల ద్వారా గతంలో లాగా రెవెన్యూ భూముల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తొందర్లోనే పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పక్కకు భూ సరిహద్దు నిర్ణయిస్తారని రైతులకు భూహక్కు దారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని భూభారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్లపై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీలు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తాసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిగ్గా మ్యూ టేషన్ జరుగుతుందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరు లేరని 15 నెలల నుండి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూభారతి చట్టం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్ బుద్దీన్, ఎంపీడీఓ లచ్చల్లు,డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిరి ధావర్లు శ్రీనివాస్, రాహుల్, ఏవో ప్రదీప్, సింగిల్ విండో చైర్మన్లు ముప్పాల రామచంద్ర రావు, నవీన్ రావ్, నాయకులు నారపక రమేష్, మైపాల్ రెడ్డి, అడేపూ నర్సయ్య, పాత రమేష్, మరియు వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ హానరరీ కమిటీ సమావేశం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ హానరరీ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది.అందులో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్లు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ , కోల అన్నా రెడ్డి, ఈద కుమార స్వామి,గాలిపెల్లి నాగేశ్వర్, చెర్మాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఎన్నికైన శ్రీనివాస్ గాంధీ తన వ్యక్తిగత కారణాలతో జిల్లా గవర్నర్ పదవిని కంటిన్యూ చేయలేని కారణంగా నూతన జిల్లా గవర్నర్ పదవికి కొత్త అభ్యర్థి ఎన్నిక అనివార్యమైందన్నారు.ఇదే విషయాన్ని శ్రీనివాస గాంధి నుండి లిఖితపూర్వకంగా తీసుకొని నిర్ధారణ చేయడం జరిగిందన్నారు.హానరరి కమిటీ అత్యవసర సమావేశంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ అందరూ కలిసి చెర్మాల వెంకటేశ్వర్లును 2025 26 సంవత్సరానికి గాను జిల్లా గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ఘనంగా యూబిఐ బ్యాంకు మేనేజర్ సుధాకర్‌కు సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల పరిధిలోని వెల్ది గ్రామ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ బదిలీలో భాగంగా ఇక్కడ నుండి కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు పట్టణానికి బదిలీపై వెళ్తున్నారు. శుక్రవారం గ్రామస్తులు, రైతులు, బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ కు ఘనంగా సన్మానం చేపట్టారు. మేనేజర్ సుధాకర్ రెండేళ్లపాటు రైతులకు, ప్రజలకు, వారు అందించిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ... వెల్ది బ్రాంచ్ ఖాతాదారుల, గ్రామస్తుల సహకారంతో యు బి ఐ సేవలు మరింత అందించామని తెలిపారు. రెండేళ్ల కాలంలో మాకు సహకరించిన ఖాతాదారులకు, రైతులకు గ్రామస్తులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బ్యాంక్ అభివృద్ధికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయి కుమార్, మాజీ ఎంపీటీసీలు నూతి శ్రీనివాస్, కోల వీరేశం, నాయకులు గంప చంద్రమోళి, రామచంద్రరావు, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శివ సాయి, క్యాషియర్ కృష్ణ, సిబ్బంది, దివ్య, హరీష్, అవినాష్, సీఏలు అరుణ, అనిత, సుంక అనూష, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మానకొండూర్ మైనారిటీ గురుకుల విద్యార్థులు జయకేతనం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల మానకొండూర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మొహమ్మద్ అష్రాఫ్ 434/500, (సీఈసీ) కే.జశ్వంత్ 431/500 (సీఈసీ) డి.అభిషేక్ 406/500 (హెచ్ఈసి) ద్వితీయ సంవత్సరంలో డి.రాంచరణ్ 956/1000 (హెచ్ఈసి) ,ఎ.అజయ్ 947/1000, ( సీఈసీ) ఎండీ సమీర్ 935/1000 (సీఈసీ) మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. కళాశాలలో రికార్డు స్థాయిల్లో మొదటి సంవత్సరం లో 90 !! ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 87!! ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డాక్టర్ పిడిశెట్టి సంపత్ అభినందించడం జరిగింది. 202526కు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ, హెచ్ఈసి గ్రూపులో మరియు 5 ,6 ,7 మరియు 8 వ తరగతిలో ముస్లిం మైనారిటీ విద్యార్థులకు అడ్మిషన్లు కలవు కావున ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ కోరారు. అడ్మిషన్లు కావలసినవారు దరఖాస్తు చేసుకోగలరు. ఇతర వివరాలకు తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం దగ్గరలో ఉన్న మైనారిటీ గురుకుల నందు లేదా 7995057932 నంబరును సంప్రదించగలరు.

# విద్యార్థులు సెల్ ఫోన్లను పక్కన పెట్టండి

**సమ్మర్ క్యాంపునువినియోగించుకోండి**
**విద్యార్థులు జీవనశైలిగా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:



కరీంనగర్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పలు అంశాలపై ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని 20 రోజులపాటు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో చక్కగా రాణించాలని సూచించారు. ఈనెల 28వ తేది నుంచి ప్రారంభం కానున్న వేసవి శిక్షణ తరగతుల పై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేసవి శిక్షణ శిబిరాలకు సంబంధించి పలు అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ సోమవారం నుంచి కరీంనగర్ లోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఎంపిక చేసిన 10 ప్రైవేటు పాఠశాలల్లో 20 అంశాలపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్లోని బాల భవన్, అంబేద్కర్ స్టేడియం, సప్తగిరి కాలనీలోని కేజీబీవీ స్కూలు, మంకమ్మ తోటలోని గర్ల్స్ హై స్కూల్ తో పాటు ఎంపిక చేసిన పది ప్రైవేటు పాఠశాలల్లో సమ్మర్ క్యాంపు లు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడి ఇబ్బందులు తెచ్చుకోవద్దని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు జీవన శైలిలో భాగంగా ప్రతిరోజు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా పరిజ్ఞానం పెరుగుతుం దన్నారు. పుస్తకాలను చదవడంతో పాటు రాయడం అలవర్చుకోవాలని తద్వారా రైటింగ్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చని సూచించారు. వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులు సెల్ఫోన్లకు సెలవు పెట్టి చదవడం రాయడంపై అత్యధికంగా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. 20 రోజులపాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న ఉచిత శిక్షణ శిబిరంలో ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా సంస్థల నిర్వాహకులు స్నాక్స్ అందించేందుకు ముందుకు వచ్చార న్నారు.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్విమ్మింగ్, స్పెల్ బి, క్రియేటివ్ రైటింగ్, అబాకస్, వాలీబాల్, బుక్ రివ్యూ, యాక్టింగ్, పెయింటింగు, క్విజ్, డ్యాన్సు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ అండ్ ఫోటోషాప్ తో పాటు మొత్తం 27 అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చక్కగా వినియోగించుకో వాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఈవో జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధులు శేఖర్ రావు, రామారావు, హనుమంతరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలి

**కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



స్వచ్ఛ్ సర్వేక్షన్ లో భాగంగా శుక్రవారం నగరంలోని 5,26,27 డివిజన్ పరిదిలో పర్యటించి,పారిశుధ్య పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్తనిఖీ చేసి పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల బయోమెట్రిక్, హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి.. జవానులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య పనుల పై ఆరా తీశారు. అనంతరం పారిశుధ్య జవానులకు పలు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరపాలక సంస్థ ద్వారా నిర్వహించే అన్నపూర్ణ 5 రూపాయల భోజనం ఏర్పాటు కు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.... స్వచ్ఛ్ సర్వేక్షన్ లో నగరపాలక సంస్థ కు మంచి ర్యాంకు వచ్చేలా కార్మికులు సిబ్బంది కృషి చేయాలన్నారు. నగరాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీస్కుంటు సెక్రిగేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెత్త ఇంట్లోనే బుట్టల్లో వేరు చేసి వచ్చేలా పారిశుధ్య సిబ్బంది చర్యలు తీస్కోవాలని కోరారు. తడి చెత్తను వర్మికంపోస్టు కేంద్రాలకు పొడి చెత్త డబ్బాలు, అట్ట ముక్కలను డీఆర్ సీసీకి తరలించేలా చూడాలన్నారు. డంపు యార్డులు వీలైనంత చెత్తను తగ్గించి తరలించాలని జవానులను ఆదేశించారు. కాలనీల్లో ఓపెన్ డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించి... డ్రైనేజీ పరిసర ప్రాంతాలను, చెత్త కలెక్షన్ పాయింట్లను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికులు సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్మికులు సరైన జాగ్రత్తలు తీస్కుంటు పారిశుధ్య పనులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, జవానులు నరేంధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జీపి నర్సరికి రక్షణగా బతుకమ్మ చీరలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరి పెంపకం కేంద్రం లో ఎండ వేడిమికి మొక్కలు తట్టుకోలేక పోవడాన్ని చూసిన గ్రామ పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యాలయం లో నిరుపయోగంగా పడి ఉన్న ప్రభుత్వ బతుకమ్మ చీరలను దేరాలుగా కట్టారు. ఈ దృశ్యాన్ని చూసిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ మహంకాళి కొమురయ్య ఆరోపిస్తూ పేదలకు పంచవల్సిన బతుకమ్మ చీరలను ఇలా గ్రామ పంచాయతీ నర్సరికి వాడుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాడు. నర్సరీ పెంపకానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే ఇస్తుంది కదా అని అంటున్నాడు. ఇలా బతుకమ్మ చీరలను యాథేచ్చగా వాడుతున్న వైనం పై పంచాయతీ కార్యదర్శి చూసి చూడకుండా వదిలి వేయడం పై గ్రామస్థులు సర్వత్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు బతుకమ్మ చీరలను వృధా చెయ్యనివ్వకుండా చూడాలని, నిబంధనల మేరకు పేదలకు పంచాలని గ్రామస్థులు కోరుతున్నారు

## ఉగ్రదాడిలో మరణించిన అమరులకు బీజేపీ కొవ్వొత్తుల ర్యాలీ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమరుందరికి గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కొవ్వత్తు లతో శుక్రవారం రోజున ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలుపుతూ వారికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఉగ్రవాదులు ప్రత్యేకంగా ఒకే మతానికి చెందిన వారినే టార్గెట్ గా చేసుకుని మరి చంపడం బాధాకరమని త్వరలోనే ఉగ్రవాదులపై ప్రతీకార చర్య ఉంటుందని ఆశిస్తున్నామని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, బుధర్తి మహేందర్, కంది శంకర్, జంగా శ్రీనివాస్ రెడ్డి, భీమర లక్ష్మణ్, గందే చిరంజీవి, పదాల శ్రీనివాస్, నక్క రాజేందర్, చందబోయిన నరేందర్ రెడ్డి, బాలయ్య అన్న అక్కి త గుళ్ళ సంపత్,పైడిపల్లి తిరుపతి, జూపాక రాకేష్, గోలి ప్రతినవ్ రెడ్డి, మిడిదొడ్డి ప్రశాంత్, పొతరవేని ఈశ్వర్, యామ రామ్, నల్లాల కిషన్ రెడ్డి, సందీప్, అనిల్,సందీప్ నిరంజన్,అజయ్,రాకేష్







## దత్తత ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహంలో పెరుగుతున్న ఆరు నెలల శిశువును పూనేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత తీసుకున్నారు. దత్తత తల్లిదండ్రులకు దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. అందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఒ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా కుటుంబానికి ఆర్థిక సాయం

**25 సంవత్సరాల నుండి ఆయమ్మగా సేవలు భేష్**

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల కేంద్రం లోని మొదటి అంగన్వాడీ కేంద్రం లో ఆయమ్మగా పనిచేసిన మీసుగుల ప్రమీల (61) ఈ నెల 17వ తేదీన అనారోగ్య కారణాలతో తో బాధపడి మరణించిన విషయం తెలిసిందే. ఆయమ్మ చనిపోయినందున మట్టి ఖర్చుల నిమిత్తం ఐసిడీఎస్ శాఖ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు గురువారం రోజున వారి కుటుంబానికి అందజేసినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక అంగన్వాడి టీచర్లు, ఆయాలు కూడా కలిసి తమ వంతుగా 50 కేజీల బియ్యంను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి ృ, అనురాధ, సంపూర్ణ, ఇందిర, పద్మ కనకవ్వ తదితరులు పాల్గొన్నారు. గత 25 సంవత్సరాల నుండి ఆయాగా పనిచేసిన ప్రమీల అందించిన సేవలు మరువలేనివని, ప్రమీల మరణం పట్ల ఐసిడిఎస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆయమ్మ మరణించిన రోజే మట్టి ఖర్చులు అందించాల్సిన ఐసిడిఎస్ శాఖ ఎనిమిది రోజుల తరువాత ఇవ్వడం బాధాకరం.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు నిరక్ష ్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలన్నారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎంత వద్ద ధాన్యం వచ్చిందో ఎంత మొత్తం మిల్లులకు



# హుజూరాబాద వార్త



## చెల్పూర్ పి.హెచ్.సి డిఎం హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ పి.హెచ్.సి ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక రికార్డులను పరిశీలించి, ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులకు వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేబర్ రూమ్ ని సందర్శించి కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కాన్పులన్ని గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. దీని కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలని అన్నారు. అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికి ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికి స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీల్లో చెల్పూరు వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. అదే విధంగా ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డులు పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేబర్ రూమ్ ని సందర్శించి కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కాన్పులన్ని గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదే విధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికి ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికి స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గాదె గుణ సాగర్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మూ – కాశ్మీర్ లో పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గాదె గుణ సాగర్ అన్నారు. జమ్మూ – కాశ్మీర్ లోని " పహల్గం " లో జరిగిన ఉగ్రదాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అదే విధంగా దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గుణ సాగర్ మాట్లాడుతూ అభం శుభం తెలియని విదేశీయులు, పర్యాటకులు మృతి చెందడం దురదృష్టకరమని, భారత ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత



# ముస్లిం పేదల సంక్షేమం కోసం కొత్త అధ్యాయం

### బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ 2025 అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ముస్లింలకు న్యాయం చేయడానికి, వక్ఫ్ భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచడానికి ఈ చట్ట సవరణ అవసరమని పేర్కొన్నారు. ఈ చట్ట సవరణ ద్వారా ముస్లిం పేదలకు, బాధితులకు కోర్టుకు వెళ్లే అవకాశం కల్పించడం జరిగిందని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న వక్ఫ్ చట్టానికి 1954లో జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విశేష అధికారాలు కల్పించారు. 1995లో పీవీ నరసింహారావు ప్రభుత్వం ఈ చట్టానికి మరింత అధికారం ఇస్తూ వక్ఫ్ బోర్డునే సుప్రీంగా చేసిందని అన్నారు. అయితే ఈ చట్టం వల్ల సామాన్యులు, పేదలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి న్యాయం చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని సవరించిందని మండల కన్వీనర్ భూపతి ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్, మోకిడ ప్రసాద్, కనుకుంట్ల అరవింద్, ఇనుగాల రత్నాకర్, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, పెండ్యాల తిరుపతి రెడ్డి, చిట్టి సుందరయ్య, మేడిపల్లి రాజు, పూస్కూరి రాంబాబు, చెరిపెల్లి రతన్, వాసాల సత్తయ్య, ఎగ్గోజు శ్రీనివాస్, అకినపల్లి రవీందర్, శనిగరం సంపత్, మోటం అశోక్, అశోక్, మార్గం చైతన్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వావిలాల గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా దోమ తెర ఉపయోగించాలని, దోమలను చంపడానికి ఇంట్లో దోమల మందు కొట్టాలని, వీలైతే తలుపులు, కిటికీలకు దోమలు రాకుండా ఆపే నెట్ లు బిగించాలని దోమలు వచ్చి నిలవకుండా ఉండేందుకు ఫ్యాన్లు, ఏసి లు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు, డాక్టర్ చందన, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ విజయ్, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రభు ను ఘనంగా సన్మానించిన జాతీయ క్రీడాకారులు రఘు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట ప్రెస్ క్లబ్ (డబ్ల్యూజెఐ) అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన అంబాల ప్రభాకర్ (ప్రభు) ను శుక్రవారం జమ్మికుంట అభి శ్రీ ఫౌండేషన్ కార్యాలయంలో జాతీయ క్రీడాకారులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుగుల రఘు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆర్టిస్ట్ గా, అంతర్జాతీయ క్రీడాకారులుగా, సామాజిక కార్యకర్తగా, అనేక రంగాలలోనే కాకుండా రెండున్నర దశాబ్దాలుగా జర్నలిస్టు గా వివిధ పత్రికలలో, వివిధ టివి ఛానళ్ల లో పని చేయడమే కాకుండా జర్నలిస్టు సంఘంలో విశేష సేవలు అందించి ఎంతో మంది గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి సాధించిన ఘనత అని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్ట్ సమస్యలపై పోరాడి వాళ్లకు అండగా ఉంటూ గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలాల ముత్యం రెడ్డి, శనిగరపు రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకుల పై ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ శుక్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ, ఉగ్రవాదులను ఏరి వేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఉగ్రవాదుల చర్యలను ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, కోశాధికారి డాక్టర్ తొగరు విద్యాసాగర్, కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నాగలింగం, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ఎన్. రమేష్, డాక్టర్ బండి శృతి, డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల దొంగతనానికి యత్నం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేట లో గురువారం రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గొర్రెల దొంగతనానికి యత్నించారు. దీనిని గమనించిన గొర్రెల కాపరులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా ఒకరు పారిపోగా మరొకరు పట్టుబడ్డాడు. పోలీసులకు అప్పచెప్పగా పట్టుబడ్డ దొంగ పెద్ద పాపయ్య పల్లెకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గొర్రెల కాపరులు ఇక్కడికి వచ్చి పొలాల్లో గొర్రెల మందలు పెడుతుంటారు. గతంలో ఇలాగే మండల నుంచి పలుమార్లు దొంగలు దోపిడికి పాల్పడి దాదాపుగా 40 గొర్రెలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. కాగా గొర్రెల కాపరి బీరప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను రూపుమాపేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను రూపుమాపేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై యూనియన్ నాయకులు జంగాపల్లి మల్లేష్ అధ్యక్షతన శుక్రవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా అర్జున్, బ్రాంచి సహాయ కార్యదర్శి జెల్ల గజేంద్ర ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంలో, పహల్గం ఉగ్రవాద దాడిలో మరణించిన భారత యాత్రికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ భారత యాత్రికులపై పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిరచారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులపై దాడికి సిద్ధమవుతుందని, అందులో భాగంగానే కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టి గుత్తాపెట్టుదారులకు, యాజమాన్యాలకు కట్టు బానిసలుగా పని చేసే విధంగా చర్యలు తీసుకోబోతుందని, లేబర్ కోడ్స్‌లో సమ్మె హక్కు తొలగించిందని, 8 గంటల పని దినం తీసేసి 12 గంటలు పని చేయాలని నిర్ణయించిందని అన్నారు. కనీస వేతనాల నిర్ణయం యాజమాన్యాల దయాదాక్షణల మీద ఉంటుందని, ఏదైనా సంస్థ నష్టాల్లో ఉంటే గ్రాడ్యూటి, పిఎఫ్ తదితరాల అలవెన్సులు ఇవ్వనక్కర్లేదని లేబర్ కోడ్స్‌లో పొందపరిచారని తెలిపారు. సమ్మె చేస్తే నష్టపరిహారంతోపాటు జైలు శిక్షలు కూడా విధించే అవకాశం ఉందని, ఇలాంటి పరిస్థితులలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, లేబర్ కోడ్స్ రక్షణ కోసం మే 20న దేశవ్యాప్త సమ్మె చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ పిలుపులో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమోళి, మెండే శ్రీనివాస్, తోట నరహరిరావు, జెల్ల గజేంద్ర, బుగ్గారం శ్రీనివాసరావు, జంగాపల్లి మల్లేష్, సూర మహేందర్, సమ్మయ్య, సిహెచ్.దేవేందర్, శివ, రణవేణి హరీష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎఐటియుసి మాజీ అధ్యక్షునికి పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మాజీ అధ్యక్షులు వై.గట్టయ్యను హైదరాబాద్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో శుక్రవారం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వడకాపూర్, వెంకట్రావుపల్లి,కాచాపూర్, కీచులాటపల్లి, కుమ్మరి కుంట గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘం ధూళికట్ట,జూలపల్లి,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట గత ప్రభుత్వం నాయకులు కటింగుల పేరుతో దోచుకున్నారని తెలిపారు.నేను అధికారంలో లేనప్పుడు కూడా మన మండలంలో కటింగ్ ల పేరుతో దోచుకున్న ప్రభుత్వాలపై పోరాటం చేశామని గుర్తు చేశారు.నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన నుండి ధాన్యం గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నారని తాను ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చుకున్నారని తెలిపారు.తూకం అయిన 48 గంటల్లో తమ తమ ఖాతాల్లో డబ్బులు జమవుతాయన్నారు. సన్న వడ్ల బోనసందిస్తున్నామని తెలిపారు.సన్న వరి కి బోనస్ పెద్దపల్లి జిల్లాలోని అత్యధికంగా రైతులు లబ్ధి పొందారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోశాలు,ధారబోయిన నరసింహ యాదవ్, బొజ్జ శ్రీనివాస్,డైరెక్టర్లు సంతోష్ కుమార్, మల్లయ్య, చుక్కయ్య,ఏవో ప్రత్యూష, ఏఈవో లు శ్రీవాణి,రాకేష్,సీఈవో లు బద్దం రవీందర్ రెడ్డి,గీస సురేష్,ఈర్ల స్వామి,మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మలేరియా పై అవగాహన ర్యాలీ

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వైద్య సిబ్బంది శుక్రవారం మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మలేరియా నివారణ వ్యాధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, మహేందర్, సిరి చందన సత్యనారాయణ రావు, నిహారిక, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వినీత్, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి ్మ, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ఏఎన్ఎంలు సరోజన, వాణి సునంద, ఆశా వర్కర్లు శారద, సరోజన, మోనిక, భూలక్ష్మి ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**సిపిఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త:




జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాతంత్రవాదులు, మేధావులు, కుల, రాజకీయ పార్టీలు, యువత ముక్తకంఠంతో ఈ దాడులను ఖండిరచాలని వారు పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడితో కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలతోపాటు దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని వారు విమర్శించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని, దేశ సమైక్యత, సమగ్రత కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా, ప్రాణ నష్టాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పాలని వారు అన్నారు. ఉగ్రవాదుల కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముత్యంరావు, మహేశ్వరి, గోదావరిఖని పట్టణ కమిటీ నాయకులు సారయ్య, నాగమణి, సాగర్, సంతోష్, కిషన్, నాయక్, రాధాకృష్ణ, రవి, సంతోష్, వెంకటస్వామి, ప్రశాంత్, నాగమణి, సమ్మక్క, రామలక్ష్మి ్మ, బండి లక్ష్మి ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి అండ్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుంచి 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్‌లలో ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, ఎస్ఎస్‌సికు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్‌కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 2 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా ఒక్క విద్యార్థి హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 496 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా, 444 మంది విద్యార్థులు హాజరయ్యారని, పరీక్షలు సజావుగా జరిగాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పీపుల్స్ వార్ సానుభూతి పరుడు బండి రాయమల్లు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పీపుల్స్ వార్ అభిమాని, సానుభూతి పరుడు బండి రాయ మల్లు గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం పూసాలలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు మానవ హక్కుల సంఘం నేతలు, నాటి పీపుల్స్ వార్ పార్టీ సానుభూతి పరులు, నేటి మావోయిస్టు ఘనంగా నివాళులు అర్పించారు. సుల్తానాబాద్ మండలంలోని పూసాల గ్రామానికి చెందిన బండి రాయ మల్లు గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోపౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ తదితరులు పూసాలకు చేరుకొని బండి ప్రేమలు రాయమల్లు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.



## ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జిల్లా ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ కూడలి వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం మానవహారం నిర్వహించి, మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ వి.వాణిశ్రీ, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, సిహెచ్ఓ కె.ఉమామహేశ్వర్, డిపిఎంఓ కె.రమేష్, ఎంపిహెచ్ఇఓ టి.రాజేశం తదితరులున్నారు.

# జాబ్ మేళాకు అనూహ్య స్పందన

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కు అనూహ్య స్పందన లభించింది. జాబ్ మేళాలో 100 మంది నిరుద్యోగులు పాల్గొనగా, 5 కంపెనీల నుండి హెచ్ఆర్ లు పాల్గొన్నారు. 50 మంది విద్యార్థులు వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. వారికి జాబ్ పత్రాలు అందించారు. శ్రీవాణి కళాశాలల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలోని నిరుద్యోగులకు మా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలకు అవకాశాలు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారు కమలాకర్, బాలసాని శ్రీనివాస్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు శివ, ప్లేస్మెంట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు

## .బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**మల్యాల, ప్రభాతవార్త** ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల యొక్క ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరకంచేందుకే సవరణ బిల్లు 2025ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు , శుక్రవారం మల్యాల మున్నూరు కాపు సంఘం భవనంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టం పై మాట్లాడుతూ ,,ప్రపంచంలోనే అత్యంత ధన వంతమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డ్ అధీనంలో దేశంలోని మెట్రో నగరాలు రాష్ట్ర రాజధానులు పెద్ద పట్టణాలు జిల్లాలలో 39 లక్షల ఎకరాల భూములు ఉంటే ఒక్కో ఎకరం నికి కనీసం 500 రూపాయల ఆదాయం కూడా రాకపోవడం దాతలు సూచించినట్టుగా వృద్ధా లయాలు, వైద్యాలయాలు, విద్యాలయాలు ,అల్లా హ్ ఆలయాలు , స్త్రీ సంరక్షణ లాంటి ధర్మ కార్యాలకు కాకుండా ఫైవ్ స్టార్ హోటళ్లు ,



షాపింగ్ మాల్స్ లాంటి వాటికి ఉపయోగించడం వాటి నుండి కూడా నామ మాత్రపు కిరాయి తీసుకుంటూఅవినీతికి పాల్పడటం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ నడిబొడ్డు న చార్మినార్ పక్కనే ఉన్న పత్తర్ ఘట్టీ లో వక్ఫ్ బోర్డు కు 900 దుకాణాల సముదాయం ఉంటే ఒక్కో దుకాణానికి ఐదు నుంచి పది లక్షల కిరాయి అక్కడి మార్కెట్లో నడుస్తూ ఉంటే వక్ఫ్ బోర్డు కు మాత్రం 600 నుంచి ..1000 కిరాయి రావడం వక్ఫ్ బోర్డులో వేళ్లానుకున్న అవినీతికి తార్కాణం అన్నారు. మజీద్ కమిటీ లు, దర్గా కమిటీ లు, ఈద్గా కమిటీ లు వంటి వాటిలో ప్రభుత్వ జోక్యం ఉండదని వాటిని ముస్లిం పెద్దలు బేషుగ్గా నిర్వహించు కునేలా ప్రభుత్వ రక్షణ ఉంటుందని ఇట్టి విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని అన్నారు, అలాగే వక్ఫ్ చట్టం గురించి కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో. మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు,మాజీ ఎంపిటిసి సంఘని రవి. నాయకులు పొన్నం సాయి కుమార్ గౌడ్. సాయి కిరణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్.కొడిదిల రాజయ్య. గడ్డం నడిపి మల్లేశం. రమ. కోన శ్రీనివాస్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. గుండేటి గంగారం. కిషన్. నీలం రవి. తిరుపతి. సందీప్. మారుతి. ఆనందం. శ్రీధర్ గౌడ్. సంఘ శంకర్. గోవర్ధన్ రెడ్డి. చిన్న మల్లేశం. రాజకుమార్. అనంత రెడ్డి. జీవన్ రెడ్డి. రాజేశం. పాల్గొన్నారు ,

# చొప్పదండి వార్త



## నేడు చొప్పడండి పట్టణ బంద్

చొప్పదండి ప్రభాతవార్త,

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ చొప్పదండి శా!!!ఖఆధ్వర్యంలో!!!ఉ!!!గ్రదాడిలో మరణించిన వారికి క్రొవత్తుల నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ భారతదేశ అంతర్గత భద్రతను దెబ్బ తీసే విధంగా ఉగ్రవాదులు హిందువులను గుర్తించి కాల్చి చంపడం హేయమైనదని దీనికి ప్రతిఘటనగా రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచివేయాలని కోరారు.ఉగ్ర దాడికి నిరసనగా శనివారం రోజున నిర్వహించే చొప్పదండి పట్టణ బంద్ లో హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు కటుకం మహేష్, కొల్లూరి ఆనందం, గుర్రం ఇంద్రసేనా రెడ్డి, యెన్నం మునిందర్, గుర్రం హన్మంతవరెడ్డి, మోలుమురి రమేష్, కొండ గంగయ్య, చల్ల కృష్ణ, చెట్ల రాంకిషన్, కోక్కుల కనకయ్య, దూస రాము, ఉడుత శంకరయ్య, చేటపెల్లి కిషన్, సిరిపురం శ్రీనివాస్, గుర్రం రాజశేఖర్ రెడ్డి, బొల్లం సాంబమూర్తి, ఒల్లాల జగన్, మహేష్, మారంపెల్లి నాగభూషణం, పొన్నాల తిరుపతి, సాయి, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డు లో రైతుల సౌకర్యార్థం ధాన్యం కుప్పలను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు లో స్థలం వినియోగించుకోవడానికి పర్మిషన్ ఇప్పిచ్చినందుకు చొప్పదండి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డు లో చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్ మాట్లాడుతూ 24 గంటలు రైతుల మేలు గురించే ఆలోచించే నాయకుడు ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం అని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని మన కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం లోనే రైతన్నలు ఎక్కువ ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తారని తెలిపారు చొప్పదండి మార్కెట్ యార్డు ను కూడా చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రం లో ఉత్తమ మార్కెట్



యార్డు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మేము ముందుకు సాగుతున్నం అని అన్నారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపెల్లి నవీన్ కుమార్,జక్కుల అనిల్ పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,చుప్ప శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో వృద్ధుడు మృతి

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన ఒక వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు ఈ మేరకు గ్రామానికి చెందిన ఎలిగేటిలచ్చయ్య గత కొద్ది కాలంగా పక్షవాతానికి గురై పూర్తిగా కదలలేని స్థితిలో ఉండిపోయాడు పలు ఆసుపత్రులలో చికిత్స చేయించిన ఫలితం లేకపోయింది గురువారం రాత్రి ఆయన మృతి చెందారు ఆయన మృతి పట్ల రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి సంతాపం తెలిపారు

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని చాకుంట గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాతరగొండ ఒదయ్య అనారోగ్యంతో ఉండడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పలువురు నాయకులు పరామర్శించారు ఈ మేరకు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కొండగట్టు దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ లు ఆయనను పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల



సుదీప్న సుధాకర్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు


## ఉగ్రవాదుల చర్యకు నిరసనగా మల్యాలలో బంద్ సంపూర్ణం

**మల్యాల, ప్రభాతవార్త జమ్మూ** కాశ్మీర్ లో హిందువులపై ఉగ్రవాదుల ఘాతుక చర్యను నిరసిస్తూ శుక్రవారం చేపట్టిన మల్యాల బంద్ విజయవంతమైంది, ఈ సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో పలువురు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు, ఈ సందర్భంగా అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛందంగా బంద్ పాటించారు,

## సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణములోని జ్ఞాన సరస్వతి ఆలయంలో చొప్పదండి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడాస్ట్రా విద్యాసంస్థ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ ముద్దం నరేందర్ గౌడ్ ఉపాధ్యాయులు దివ్య మోనిక లక్ష్మి మాల రిసెప్షనిస్ట్ అఖిల తదితరులు పాల్గొన్నారు



## ఉగ్రదాడిని నిరసిస్తూ నిరసన

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని సీతా రామాంజనేయ ఆలయంలో ఉగ్ర దాడిని నిరసిస్తూ నిరసన తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపే రెండు నిమిషాలు మోనం పాటించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచలం రత్నాకర్ చార్యులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ నాయకులు మాజీ ఎంపీటీసీ భక్తుల లక్ష్మీనారాయణ వెల్మ బాపురెడ్డి భూమాచారి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## గర్శకుర్తి లో శుక్రవారం సభ

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం సభ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మహిళలు పిల్లలు ఆరోగ్యంపై తీసుకోవలసిన పోషకహారం గురించి మరియు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి సీడీపీఓ తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం సామూహిక సీమంతాలు మరియు అన్న ప్రాసనలు మరియు ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సీడీపీఓ నర్సింగరాణి , సూపర్వైజర్ రేణుక , పోషణ్ అభియాన్ బీసీ శ్రీధర్. ఐసీపీఎస్ కవిత.అంగన్వాడీ టీచర్స్ పద్మ, ఎల్లమ్మ, లక్ష్మి, ఉదయశ్రీ ఆశా కార్యకర్త స్వర్ణకుమారి పిల్లలు తల్లులు పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనుగడ సాగించలేదు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.




ఉగ్రవాదులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నాయని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనుగడ సాగించలేదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి బాధాకరమని, ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా నుంచి మహంకాళి చౌరస్తా వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాశ్మీర్‌లోని ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని రాజరాజేశ్వర స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఉగ్రదాడులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనుగడ సాధించలేదని అన్నారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని వారి సంస్థను మట్టు బెట్టాలని పేర్కొన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలని కోరుతూ, మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో జరగని ఉపాధి హామీ పనులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

అధికారుల నిర్లక్ష్యంతో కొనరావుపేట మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదు. కూలీలకు పని కల్పించేందుకు ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టింది. కానీ కొనరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరుగుతుంటే మండల కేంద్రంలో మాత్రం పనులు నిర్వహించడం లేదు. గత కొన్ని నెలలుగా ఉపాధి హామీ పని లేక కూలీలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇటీవల కొన్ని రోజుల క్రితం అధికారులు పనులను ప్రారంభించి, రెండు రోజులు నడిచాక పనులను నిలిపివేశారు. మండల కేంద్రంలో మొత్తం 920 జాబ్ కార్డులు ఉండగా, ఇందులో సుమారు 200 మందికి రోజూ పనికి వెళ్లారు. కానీ కొనరావుపేట మండల కేంద్రంలో ఉపాధి హామీ పని జరగక పోవడంతో కూలీలకు ఉపాధి కరువవుతుంది. అయితే మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగు తున్నప్పటికీ కేవలం మండల కేంద్రంలోనే పనులు చేపట్టకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం ఉందని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తాము ఉపాధి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎన్నిసార్లు ఉన్నతాధికారుల



దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని కూలీలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించిన మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు జరిగేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.

# వేములవాడ వార్త

## ఎన్నారై మోతే రాములకు సన్మానం

చందుర్తి ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే రాములు ను మండల ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం సన్మానించారు, మండల కేంద్రంలోని సంఘ భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోగా భవన నిర్మాణం కోసం లక్ష రూపాయలను విరాళంగా అందజేయగా మండల సంఘం నాయకులు శాలువతో సన్మానించారు, ఎన్నారై మోతే రాములు ఇప్పటికే పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు గ్రామానికి వైకుంఠ రథం, మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఎన్నారై రాములు మాట్లాడుతూ పుట్టిన ఊరు పై మమకారంతో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహా యం అందజేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల బాబు,మండల అధ్యక్షులు తుపాకుల రవి, సంఘ సభ్యులు నారాయణ, రాములు,తుపాకుల వెంకటి మట్కు దేవయ్య, నగేష్, మామిడి రాములు, తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లింల నిరసన

వేములవాడ, ప్రభాతవార్త.




కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ వేములవాడ పట్టణంలోని అన్ని మసీదుల వద్ద శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మృతులకు ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. అనంతరం పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అక్రం మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణ రహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశంలోని అందరూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలని అన్నారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్‌లతోపాటు ముస్లిం అధ్యక్షులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మత పెద్దలు, ముస్లిం యువకులు తదితరులున్నారు.

## నిరుపేదకు బియ్యం, ఆర్థిక సహాయం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మల్యాల సురేష్ కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సురేష్ కాలు విరగడంతో గత రెండు నెలలుగా మంచానికే పరిమితం అయ్యాడు. నిరుపేద అయిన సురేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెక్కాడితే కానీ కొక్కాడని పరిస్థితి. విషయం తెలుసుకున్న సామాజిక నాయకులు పెంతల శ్రీనివాస్, ఎండి.అజీం పాషా, బానోతు సురేష్ నాయక్, గూడూరి నరహరి, బొశెట్టి నాగరాజు, అవుదుత శ్రీధర్, దర్ర మల్లయ్యలు సురేష్‌కు బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు.



## ఫైబర్ గోతులను పూడ్చిన అధికారులు

వార్త కథనానికి స్పందన

చందుర్తి ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి ఆశీ రెడ్డి పల్లె గ్రామం వరకు టీ ఫైబర్ కనెక్షన్ కోసం తవ్విన గోతులను పూడ్చక పోవడంతో ఆ గోతులు ప్రమాదకరంగా మార డంతో ప్రమాదకరంగా టీ ఫైబర్ గోతులు.... అనే వార్త కథనం వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో ప్రచురణ కాగా స్పందించిన అధికారులు, పంచాయతీ కార్యదర్శి టీ ఫైబర్ గోతులను పూడ్చారు,ఆసిరెడ్డి పల్లె గ్రామంలో రేషం రామస్వామి ఇంటి ముందు టీ ఫైబర్ గోతులు ప్రమాదకరంగా మారడంతో వార్త కథనంతో గోతులను పూడ్చారు

## పహల్గాం మృతులకు ఘన నివాళులు

-కొవ్వొత్తులతో ర్యాలీ

ఓదెల ప్రభాత వార్త:

కశ్మీర్‌లోని పహల్గాం కు విహారయాత్రకు వెళ్లిన భారతీయులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని ఈ దుశ్చర్యను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దపల్లి జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) అనుబంధ సంస్థ జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో పాత్రికేయుల ఆధ్వర్యంలో పాత్రికేయుల బృందం తో పాటు స్థానిక, ప్రజలు రాజకీయ పక్ష నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు ఈ ఘటనను నిరసన తెలుపుతూ కొవ్వొత్తులతో ర్యాలీ తీసి మృతులకు ఘన నివాళులు అర్పించారు పలువురు మాట్లాడుతూ ఉగ్రవాద కార్యక్రమాలను అడ్డుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ఏ మంచి నిర్ణయానికైనా తాము స్వాగతిస్తామని, ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఖబర్దార్ పాకిస్తాన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టు సంఘం ప్రతినిధులు ముత్యాల నర్సయ్య,బాలసాని శ్రీనివాస్,మృతుంజయం, దాసరి రమేష్, చెరుకు శంకరయ్య లతోపాటు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, మేర శంకరయ్య, కర్ర శ్రీనివాస్ రెడ్డి,కర్కా మోహనరెడ్డి, గుండేటి రాహుల్, తుమ్మల మధుకర్, తోట గట్టయ్య, పల్లపు సదయ్య,మాటూరి లక్ష్మయ్య, పిట్టల శ్రీనివాస్, తోట్ల ఉదయ్ కిరణ్, జంగా కనుకయ్య, ఇదా అజయ్, అటెపెల్లి విజేందర్,వేల్పుల రమేష్,లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చొరవతో స్వదేశానికి చేరిన కట్ట లింగంపేట వాసి

చందుర్తి ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన తీగల గంగరాజు (45) అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం ఆజాత్ వీసా పై గల్ఫ్ దేశం దుబాయ్ వెళ్లగా అక్కడ కూలీ పని చేస్తుండగా బీపీ ఎక్కువై పక్షవాతం రావడంతో హాస్పటల్లో చేరాడు, విషయాన్ని గ్రామస్తులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే అక్కడి ఎంబసీ అధికారులతో మాట్లాడి గంగరాజు కు వైద్య చికిత్స అందించారు, అనారోగ్యంతో బాధపడుతున్న గంగరాజు కు ఎమ్మెల్యే విమాన టికెట్ అందజేసి స్వగ్రామానికి తెప్పించారు, స్వగ్రామం కట్ట లింగంపేటకు చేరుకున్న గంగరాజు ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, కాంగ్రెస్ నాయకులు అంజన్ రావు,అవారి మనోహర్, యెల్ల దశరథం, ఏనుగుల పరశురాములు, మారుపాక పరశురాములు పరామర్శించి గంగరాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు, గంగరాజం భార్య గంగ లక్ష్మి ృ, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న ఆలయంలో భజన

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని నాగిరెడ్డి మండపంలో హైదరాబాద్‌కు చెందిన శభరి ఈశా భజన మండలి వారిచే శుక్రవారం భజన నిర్వహించారు. మండపంలో 22 మంది సభ్యులతో సకల దేవత సంకీర్తన భజన కార్యక్రమాన్ని చేపట్టారు.

# పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

### వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్

మంథని ప్రభాతవార్త:



కశ్మీర్‌లోని పహల్గాంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు అతిక్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సంతోష్, విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒద్నాల శ్రీనివాస్, ఎంఎస్ రెడ్డి, ఎక్సైజ్ మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, హరీష్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రావుల తిరుమల్ తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షులు కూర కోటేష్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధికోసం ఆరోపణ చేస్తే సహించం

మంథని ప్రభాతవార్త:




మంథని మాల మహానాడు ఐక్యవేదిక నాయకులపై బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండా రవీందర్ మాట్లాడిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల ఐక్యవేదిక నాయకులు ఆర్ల నాగరాజు నూకల కమల్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొండా రవీందర్ తన రాజకీయ లబ్ధి కోసం మాల సంఘాల నాయకులను కించపరిచే విధంగా మాట్లాడారని మాల సంఘం వర్గీకరణలో రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తుందని ఎయొక్క రాజకీయ పార్టీ నాయకుల మెప్పు కోసం పనిచేయడం లేదని వారన్నారు ఎంపీ వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు తిరిగి ప్రచారం చేసి వంశీకృష్ణ గెలుపు బాధ్యతలను తన భుజాలపై వేసుకొని మంచి మెజార్టీతోని గెలిపించడం జరిగిందని వారన్నారు. అలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఎంపీ వంశీకృష్ణ ఫ్లెక్సీలు చింపేశారని దుష్ప్రచారం చేస్తున్న కొండ రవీందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదని ఏమైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ వారు చూసుకుంటారని పార్టీలకు మాల సంఘానికి ముడిపెట్టి సొంత రాజకీయాల ప్రయోజనాల కోసం మాల సామాజిక వర్గానికి చెందిన నీవు బహుజన నాయకుడను అని చెప్పుకోవడం సిగ్గుచేటని వారన్నారు. గతంలో రేవెల్లి రాజబాబు చనిపోతే సంఘీభావం తెలియజేయ కపోవడంతో పాటు తనను హత్య చేసిన వారికి వత్తాసు పలుకుతూ వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొనడం సిగ్గుచేటని అన్నారు. ఇకపై మాల సంఘం నాయకులపై అనుచిత వాక్యాలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో మాల ఐక్యవేదిక నాయకులు జంజర్ల రాజు, ఎరుకల రమేష్, ఆర్ల నారాయణ, జంజర్ల శ్రీనివాస్, దీకొండ లక్ష్మణ్, ఎరుకల సురేష్, చంద్రు రాజమల్లు పాల్గొన్నారు.

## చిన్నారులు,గర్భిణీ, బాలింతలలో పోషకాహార లోపాన్ని అధిగమించాలి

### జిల్లా జడ్జి స్వప్న రాణి

### ఘనంగా పోషణ అభియాన్

రామగిరి ప్రభాతవార్త:





చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని అధిగమించలని, వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు స్త్రీశిశు సంక్షేమ శాఖ కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్నరాణి అన్నారు. మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో పోషణ అభియాన్ లో పోషణ పక్షం లో భాగంగా అంగన్వాడి ప్రీ స్కూల్ ఆన్వల్ డే లో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వాలు వీరి కోసం ఎన్నో పోషకాహారాలను పంపిస్తుందని,వాటిని అర్హులైన వారందరికీ అందించాలని ఆమె సూచించారు. పెద్దపల్లి జిల్లా డి.ఎం.హెచ్.ఓ అన్న ప్రసన్న, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన రీతిలో పోషన్ పక్వాడ్ అవగాహన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారణకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోషణ్ పఖ్వాడా ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు నిర్వహించ బడుతోందని,సాంకేతికత, సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు, మహిళల్లో ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడం పోషణ్ అభియాన్ లక్ష్యమన్నారు.పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి, పోషన్ పఖ్వాడా 2025లో పిల్లల జీవితంలోని మొదటి 1,000 రోజులపై దృష్టి పెడుతుందన్నారు.గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు.. అలాగే ప్రతిరోజు బలవర్ధమైన ఆహారాన్ని కూడా తీసుకోవాల న్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డు లలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తు లు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు, పెరిగేలా చూడాలని చెప్పారు.అలాగే ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారని చెప్పడం జరిగింది. అలాగే పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై తల్లులకు కిశోర బాలికలకు వృద్ధులకు అవగాహన కల్పించడం జరిగింది. పోషన్ పక్వాడ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్నం చేశారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. మంథని సిడిపిఓ పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపిడిఓ బద్రి శైలజ రాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు పల్లె అనిత,సరిత,స్వప్న,అనిత, శారద, అంగన్వాడీ టీచర్లు,ఆశాలు,ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నివాళులు

రామగిరి ప్రభాతవార్త:

జమ్ము కాశ్మీర్, పెహల్గాం లో ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ శుక్రవారం టి యు డబ్ల్యు జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు రామగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొల్లవరం విజయానంద రావు ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ తెలంగాణ సెంటర్లో పెహల్గా మృతులకు కొవ్వతులతో సంఘీభావం ప్రకటించారు. పాకిస్తాన్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తెలంగాణ సెంటర్ నుంచి అమరవీరుల స్థూపం వరకు కొవ్వతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, రామగిరి మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఎన్నికల కోడ్ ముగిసిన తొలగని ముసుగులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ఎలక్షన్ అధికారులు ఎన్నికల నిబంధన మేరకు వివిధ అ భివృద్ధి పనుల పైన ముసుగులు వేసిన అధికారులు ఎన్నికల అనంతరం వాటిని తొలగించడం మర్చిపోయారు. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా శంకుస్థాపన శిలాఫలకాలపై అధికారులు ముసుగులు వేసిన ఎలక్షన్ కోడ్ ముగిసిన ముసుగులు మాత్రం తొలగించడం లేదు ఫిబ్రవరి 27వ తేదీన నల్లగొండ ఖమ్మం వరంగల్ కరీంనగర్ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా మార్చి 7న ఫలితాలు వెల్లడయ్యాయి మార్చి 8వ తేదీన కోడు ముగిసిన ఇన్ని రోజులు గడుస్తున్న మంథనిలో ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ వాల్‌పై శిలాఫలకాలపై అగ్రికల్చర్ ఆఫీస్ గోడపై శిలాఫలకాలపై ముసుగు లు తెరుచుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అభివృద్ధి శిలాఫలకాలు పైన ఉన్న ముసుగులను తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకండి

### -మున్సిపల్ కమిషనర్ మనోహార్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సి పాలిటి పరిధిలోని వ్యాపార సంస్థల వారికి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి దుకాణ వివరములు చెప్పి మున్సిపల్ కార్యాలయము నుండి మాట్లాడుతున్నాం ట్రేడ్ లైసెన్స్ డబ్బులు ఫోన్ పే లేదా జీ పే ద్వారా చెల్లించాలని లేక పోతే మీ దుకాణములకు ఫైన్ వేసి సీజ్ చేయ బడుతాయి అని బెదిరించి డబ్బులు వసూల్ల కు పలు పడుతున్నారని మున్సిపల్ కమిషనర్ మనోహార్ తెలిపారు. ఇప్పటి వరకు మంథని మున్సిపల్ పరిధి లో అనేక దుకాణ దారులకు పలు ఫ్రాడ్ ఫోన్ కాల్స్ వచ్చాయని సమాచారం. కావున ప్రజలు నేరుగా మంథని మునిసిపల్ ఆఫీస్ కి వచ్చి పన్నులు చెల్లించి సైబర్ నేరగాల్ల ఉచ్చులో పడకుండా జాగ్రతగా ఉండండి. వెంటనే పోలీసులకి సమాచారం అందించాలని ఆయన కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

### జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మండలంలోని పోతారం, మల్లేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరాదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గ్రేడ్ ఏ కు రూ.2320, సాధారణ రకానికి 2300మద్దతు ధర పొందాలని సూచించారు. ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సహకార సంఘం ద్వారా 35 కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు దాసరి లక్ష్మి మొండయ్య, ఉడుత మాధవి పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమసురేష్ రెడ్డి, నాయకులు అజీంఖాన్, జాగిరి సదానందం, ఎరుకల మధు, ఎడ్ల ప్రమీల, తాళ్ళపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ముస్లింల నిరసన ర్యాలీ

ధర్మపురి, ప్రభాతవార్త:

కాశ్మీర్ లోయలో పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేసి హత్యకు పాల్పడిన సంఘటనకు వ్యతిరేకంగా ధర్మపురిలో శుక్రవారం స్థానిక ముస్లింలు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నంది విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహం వద్ద తీవ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాదులకు, పాకిస్తాన్ దేశానికి వ్యతిరేకంగా భారతదేశానికి అనుకూలంగా నినాదాలు చేశారు. అలాగే హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలని , మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు జహంగీర్, ఇక్రం , రఫియోద్దిన్ , యూనిస్, ఇస్మాయిల్ ,అంజద్ ,చాంద్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా

**మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్**

పెగడపల్లి, ప్రభాతవార్త:

మార్కెట్ అభివృద్ధికి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షులు రాములు గౌడ్ అధ్యక్షతన నూతన పాలకవర్గం మొదటి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సహకారంతో పెగడపల్లి మార్కెట్ అభివృద్ధిలోకి తీసుకెళ్తానన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో వైస్ చైర్మన్ సురకంటి సత్తి రెడ్డి,కార్యవర్గ సభ్యులు, కార్యదర్శి.ఏ. వరలక్షి ృ పాలకవర్గ సభ్యులు చెట్ల కిషన్ ,చాట్ల విజయభాస్కర్ ,మేకల మల్లయ్య, అంజన్న నాయక్ శ్రీరామ్ అంజయ్య ,బాలసాని శ్రీనివాస్,మన్నె గంగారాజ్యం, లావణ్య, లింగం పల్లి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, అడువ తిరుపతి , కర్ర భాస్కర్ రెడ్డి. దేశెట్టి లక్ష్మీరాజం పాలక వర్గము, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో ప్రతి సంవత్సరం 25 ఏప్రిల్ రోజున ప్రపంచ మలేరియా దినోత్సవం గా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరము థీమ్ మలేరియా మనతోనే ముగుస్తుంది తిరిగి పెట్టుబడి పెట్టండి తిరిగి ఊహించుకోండి తిరిగి బలపడండి ఈ శక్తివంతమైన సందేశం అంతర్జాతీయ స్థాయి నుండి స్థానిక సమాజం వరకు వ్యాప్తి చేయడం, అట్టడుగు, బలహీన వర్గాల స్థాయి ప్రచారానికి మద్దతు ఇస్తుంది. మలేరియా రహిత ప్రపంచం వైపు, పురోగతిని వేగవంతం చేయడానికి దోహదపడుతుంది అని మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుస్మిత ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం అయినది. ఇందులో భాగంగా మలేరియా ఆడ అనాఫిలిస్ దోమ కొట్టడం వలన సోకుతుంది ప్లాస్మోడియం అనే పరాన జీవి వలన మలేరియా సోకుతుంది. ప్లాస్మోడియం, వై వాక్స్, ప్లాస్మోడియం ఫాల్సి పరం అనే ప్రజాతుల వలన ప్రాణాపాయం సంభవించవచ్చును. మలేరియా లక్షణాలు చలితో కూడిన జ్వరం రావడం రోజు విడిచి రోజు జ్వరం రావడం,వికారం వాంతులు విరేచనాలు, విపరీతమైన అలసట,కీళ్ల నొప్పులు మరియు కండరాల నొప్పులు,తలనొప్పి మొదలగు లక్షణాలు ఉంటాయి. మలేరియా వ్యాధికి చికిత్స అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభిస్తుంది అని తెలిపినారు. నివారణ ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వ ప్రాంతాలను నిర్మూలించడం, దోమల వృద్ధిని నివారించడం, దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడడం తగు జాగ్రత్తలు తీసుకోవడం గురించి తెలిపినారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ నరసింహారెడ్డి, హెచ్ఎస్ జీవరాణి, ల్యాబ్ అసిస్టెంట్ రమేష్, హెచ్ఏ దామోదర్, ఏఎన్ఎం మృణాళిని, ఓఎస్డి మల్లేశం, ఆశా సంధ్య ఈ యొక్క ర్యాలీలో పాల్గొన్నారు.

## కశ్మీర్‌లో ఉగ్రదాడిపైనిరసన

**-కొవ్వొత్తులతో నివాళి**

ఎండపల్లి, ప్రభాతవార్త:



కాశ్మీర్(పహల్గాం) సంఘటనలో ఇటీవల సుమారుగా 30 మంది భారతీయులు చనిపోయారు వారి ఆత్మకి శాంతి కలగాలనీ మండలంలోని గుల్లకోట గ్రామంలో చనిపోయిన వారికి శుక్రవారం అమరవీరుల స్తూపం వద్ద 2016-17 ఎస్సెస్సి పూర్వ విద్యా ర్థులు యువత,గ్రామ ప్రజానీకం కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత ,పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

కశ్మీర్‌లోని పహల్గాంలో దాడిని నిరసిస్తూ గొల్లపల్లి మండల కేంద్రంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను విశ్వహిందూ పరిషత్ , బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం దహనం చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుండి గ్రామపంచాయతీ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ దగ్గర ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి ఉగ్రవాదుల చేతిలో చనిపోయిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హిందు వాహిని జిల్లా అధ్యక్షుడు వేముల సంతోష్ మాట్లాడుతూ పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం దారుణమన్నారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి సత్యనారాయణ, తాడూరి శ్రీనువాసు,విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు కుంభర్కార్ అరుణ్,విహెచ్పి పట్టణ కన్వీనర్ అంకం సతీష్,బజరంగ్ దళ్ మండల కన్వీనర్, ఎనగందుల రమేష్, వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో మలేరియా అవగాహన ర్యాలీ

ముత్తారం, ప్రభాతవార్త:




ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మలేరియా అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. స్థానిక అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా మీదుగా ఎంపిడిఓ కార్యాలయం నుంచి గ్రామ పంచాయతీ వరకు ఈ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీలో మలేరియా నినాదాలు చేస్తే, మంగళవారం, శుక్రవారంను డ్రై డేగా పాటించాలని, ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, మురికి నీటిలో ఆయిల్ బాల్స్ వేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, ముఖ్యంగా దోమలు అభివృద్ధి చెందకుండా వారంలో రెండు సార్లు పాత నీరు పడబోసి మళ్లీ పట్టుకోవాలని, దోమలు, ఈగలు, వృద్ధి చెందకుండా అరికట్టే చర్యలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసిమణి, ఫార్మాసిస్ట్ జగదీష్, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్, స్టాఫ్ నర్స్ రవళి, యూన్సీ హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాస్ తదితరులున్నారు.

# ధర్మపురి వార్త

## మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ

పెగడపల్లి, ప్రభాతవార్త:




పెగడపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి చుట్టు పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయశీల, ల్యాబ్ టెక్నీషియన్ కల్పన, ఫార్మసిస్ట్ భాస్కర్, నర్సింగ్ అధికారి శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ రమణ, శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది రవి కిరణ్, ద్వారక తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ అందించిన పూర్వ విద్యార్థి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పెగడపల్లి కి చెందిన పూర్వ విద్యార్థి స్వర్గం అనిల్ తమ పాఠశాలకు సేవ చేయాలన్న దృక్పథంతో సుమారు రూ . 30 వేల విలువగల వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాన్ని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య కు శుక్రవారం అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి తమకు పాఠాలు బోధించిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, లక్ష్మారెడ్డి, సతీష్ బాబు,వీరన్న, లచ్చయ్య, రమేష్, రాజేశం, నాగేశ్వర్,ప్రభాకర్,పూర్వ విద్యార్థులు అనిల్, మల్లిఖార్జున్, సాయితేజ, సాయిచందు, పవన్, గణేష్ పాల్గొన్నారు. 2013-14 బ్యాచ్ విద్యార్థులు తమ అపూర్వ సమ్మేళనాలాన్ని జరుపుకొని ఆనందాన్ని పంచుకున్నారు

## ధర్మపురిలో బంద్ ప్రశాంతం

ధర్మపురి, ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ లో తీవ్రవాదులు హిందువులను కాల్చి చంపిన సంఘటనను నిరసిస్తూ, స్థానిక హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బంద్ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. స్థానిక వ్యాపారులు, హోటల్లు ,తదితర వాణిజ్య సంస్థల నిర్వాహకులు తమ కార్యకలాపాలను స్వచ్ఛందంగా మూసి వేసుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు వీధులన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. హిందూ ఐక్యవేదిక సభ్యులు పలు వీధుల్లో తిరుగుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాశ్మీర్ లో జరిగిన సంఘటనను ఖండించారు.

# భూ హక్కుల పై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





భూ హక్కుల పై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ జగదీశ్వర్ , మార్కెట్ చైర్మన్ ర రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిపై రైతులకు సంపూర్ణ అవగాహన

**-ధరణీలో ఏర్పడ్డ సమస్యలు..**
**భూభారతి చట్టంతో పరిష్కారం..**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూ రెవెన్యూ శాఖ నిపుణులచే శాస్త్రీయ కోణంలో, భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం 2025) రైతాంగానికి ఇంచు భూమి ఎక్కడ నష్టపోకుండా ప్రతి ఒక్క రైతుకు సంపూర్ణ భరోసాను కల్పిస్తుందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రైతులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. భూ భారతి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీవో రమేష్ బాబుహాజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రజల కోసం ప్రత్యేకించి రైతాంగం కోసం భూములపై పటిష్టమైన భరోసా కల్పించేందుకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ధరణీ పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. గతంలో ధరణీ వ్యవస్థ ఉన్నప్పుడు ఎధైన అభ్యంతరాలు ఉంటే.. భూ చట్టం ప్రకారంగా సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లవల్సి వచ్చేదని కలెక్టర్ గుర్తు చేసారు. ఈ భూ సమస్యలు పరిష్కరిస్తూ, అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైన అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం రైతులు అప్పీల్ చేసే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. గతంలో తహసిల్దార్‌లు పరిష్కరించే చిన్న సమస్యలు సైతం కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, ఆ విధానం వల్ల వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వాటిని పరిష్కరించడంలో జాప్యం జరిగేదని కలెక్టర్ అన్నారు. భూ భారతి చట్టం ద్వారా కింది స్థాయి అధికారులకు సైతం బాధ్యతలు అప్పగించడం జరిగిందని, దీని వల్ల రైతులకు భూమికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలు మండల స్థాయంలో సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. భూ భారతిలో నాలుగు మాడ్యుల్స్ మాత్రమే ఉండి, సులభమైన రీతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడించారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందుకు వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలను విభజించడం ద్వారా భూ సమస్యల పరిష్కారం ఇప్పుడు త్వరగా అవుతుందన్నారు. భూములకు సంబందించిన అనేక సమస్యలకు భూ భారతి చట్టం ఇప్పుడు ఒక శాస్త్రీయ కోణంలో దర్పణంలో చూపిస్తుందని, రైతుల సమస్యలకు పరిష్కారం దొరికిందన్నారు. నాడు ధరణీలో ఇలాంటి అవకాశాలు లేవని ఆన్నారు. ఈ భూభారతి చట్టం పేదలకు ఎంతో మేలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది మేధావులు అధికారులు, భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ భూ భారతి చట్టంలోని సెక్షన్‌లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన సమగ్రంగా కల్పించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో రైతులకు భూ సమస్యలపై ఎమైన సమస్యలు ఉంటే.. భూ భారతి చట్టానికి లోబడి పరిష్కారం చేస్తామని, భూ భారతిలో మూడెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని ఆర్డీవో రమేష్ తెలిపారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని రైతులకు ఏర్పాటు చేసిన సదస్సుకు అనుహ్య స్పందన లభించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డిలతో పాటు రెవెన్యూ అధికారులు, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

**-గ్రామాలలో గంజాయిపై సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ బి గితే మహేష్ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ముఖ్య ప్రణాళిక అధికారి ప్రస్తుతం క్రాప్ కటింగ్ పరిశోధనలు జరుపుతున్నారని, వీరితో సమయం చేసుకుంటూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో ముగుస్తున్నందున పరిసరాల్లో ఉన్న పాన్ షాప్ వంటి వాటి పై నిఘా పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో తహసిల్దార్, ఎంపిడిఓ, పోలీస్, మండల వ్యవసాయ అధికారి వైద్య అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్లు, వైన్ షాప్ ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలని అన్నారు. బార్ నిర్వాహకులతో వాట్స్ అప్ గ్రూప్ తయారు చేయాలని ప్రతి రోజూ ఎప్పుడు మూసి వేస్తున్నారో సమాచారం అందించాలని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అవగాహన కార్యక్రమాల్లో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించే వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించాలని అన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్లను పోలీసు, ఎక్సైస్ శాఖ అధికారుల వద్ద అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యారోగశాఖ అధికారికి సూచించారు. కళాశాలలో సడన్ గా వింతగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించాలని, ఎవరైనా డ్రగ్స్ గంజాయి తీసుకుంటున్నట్లు తెలిస్తే వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందజేయాలని అన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణకు పక్కా నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ చిన్న సంఖ్య లో ఉన్నా కూడా తప్పనిసరిగా సీజ్ చేయాలని అన్నారు. జిల్లాలో ఓపెన్ డ్రింకింగ్ బంద్ చేయాలని అన్నారు. ఆలయ పరిసరాల ప్రాంతంలో వైన్ షాప్ ఉండకుండా చూడాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, మా దగ్గర అవసరమైన మేర డ్రగ్స్ నిర్ధారణ కిట్లు, నార్కోటిక్స్ గుర్తించే డాగ్స్ అందుబాటులో ఉన్నాయని వెంటనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్స్, హ్యాండ్ బుక్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ రాధా బాయి , అసిస్టెంట్ లేబర్ అధికారి నాజర్ అహ్మద్, డ్రాగ్ ఇన్స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష, విద్యా, వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండించిన ముస్లింలు

ఓదెల ప్రభాతవార్త.

కాశ్మీర్ పహల్గం టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్న ముస్లిం సోదరులు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో జామ మసీద్ జుమా నమాజ్ తర్వాత ముస్లిం సోదరులు మరియు మత పెద్దలు ఉగ్రవాదుల దారులను తీవ్రంగా ఖండించారు అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ 27 ఏప్రిల్ 2025 శుక్రవారం పగల్గము టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి జరపడంతో 27 మంది అమాయక టూరిస్టులు మరణించారని ఈ విషయంపై తీవ్రంగా ఖండించడం జరిగిందని అదేవిధంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు ఈ సంఘటన చేసిన ఉగ్రవాదులను శిక్షి ంచాలని కోరుకుంటూ జై హిందుస్థాన్ జై భారత్ అని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ముస్లిం పెద్దలు ఉన్నారు

## ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ర్యాలీ

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*




ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి వ్యాప్తికి కారణమైన వాటి పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలని బస్తీ దవఖాన వైద్యాధికారి డాక్టర్ జరీనా అన్నారు. దోమ కాటుకు దూరంగా ఉండాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చెల్పూర్ పి.హెచ్.సి ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, సత్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిజెపి జిల్లా అధ్యక్షుని పరామర్శ

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన మండల బిజెపి నేత, మాజీ సర్పంచ్ మారముల్ల కొమురయ్య తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి మండల బిజెపి నేతలతో కలిసి వల్బాపూర్ గ్రామానికి చేరుకొని మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఇదిలా ఉండగా మండలంలోని లస్మక్కపల్లి మాజీ ఉప సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి గత పది రోజుల క్రితం మృతి చెందగా సమాచారం అందుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి ఆ గ్రామానికి చేరుకొని మృతుని చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, సీనియర్ నేత మాజీ విండో చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ విజయ శ్రీనివాస్, నేతలు ఉడుత కుమార్, ఈదునూరి కుమార్, సమ్మిరెడ్డి, మల్లు శంకర్, శ్రీనివాస్ తో పాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ వృద్ధుని మృతి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ (78)గత కొంత కాలంగా మానసిక స్థితి సరిగా లేక శుక్రవారం తన ఇంటి ముందు గల అదే గ్రామానికి చెందిన శరత్ రెడ్డి వ్యవసాయ బావిలో పడి నీటి మునిగి మృతి చెందాడు. మృతుని పెద్ద కుమారుడు మహమ్మద్ ఇబ్రహీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## ఉద్యమకారుల బయోడేటా అందించాలి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమకారుల వివరములు సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమలాపూర్ తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు మోటం సంపత్ తెలిపారు. కమలాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారము జూన్ 2 తారీకు వరకు ప్రకటన ఇచ్చి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ ఉద్యమం కోసం ఉద్యమకారులు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమం చేసిన నాయక్ తమ వివరాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉద్యమకారుల మండల ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, రాష్ట్ర కో కన్వీనర్ మొకిడా ప్రసాద్, కోశాధికారి తుమ్మ శోభన్ బాబు, గుండపు సంతోష్, రామస్వామి, కుక్కల రవీందర్, ముప్పు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాం నిందితులను కఠినంగా శిక్షించాలి

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయిని పల్లి మండలం జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడం హేయమైన చర్య అని, నరమేదానికి పాల్పడిన ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకోవాలని బోయినిపల్లి మండల మాజీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారందరికి అశ్రు నివాళులు అర్పిస్తున్నాం అని, దేశంలోని ముస్లిం సమాజమంతా దేశభద్రతకు మద్దతుగా నిలుసుందన్నారు. దేశముందు మతం గోప్ప కాదని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో అణచివేయాలి అని అన్నారు.

## చిరుధాన్యాల వ్యాపారంలో యువతకు అపార అవకాశాలు

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



చిరుధాన్యాల వ్యాపారంలో యువతకు అపార అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ అన్నారు. శుక్రవారం వ్యవస్థాపక మరియు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, మిల్లేట్స్ వ్యాపార నిర్వాహకులు స్వరూపలు మాట్లాడుతూ మిల్లేట్స్ వ్యాపార నిర్వాహణలో మెలుకువలు తెలిస్తే వ్యాపార అభివృద్ధి సులభతరమన్నారు. ఈ వ్యాపార నిర్వాహణఖు ప్రభుత్వం సబ్సిడితో కూడిన ఋణాలు ఇస్తుందని, విద్యార్థులు తమ డిగ్రీ తర్వాత ఈ వ్యాపారాన్ని నిర్వహించుకోవచ్చని వారు తెలిపారు. అనంతరం మిల్లేట్స్ వ్యాపార నిర్వాహకురాలు స్వరూప, పద్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక మరియు అభివృద్ధి విభాగం కన్వీనర్ డాక్టర్ రాజేంద్రన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఓ కుమార్, డాక్టర్ కే గణేష్, రాజ్‌కుమార్, డాక్టర్ రవీందర్, కిరణ్‌కుమార్, ఉమాకిరణ్, మాధవి, సాయి రమేష్, ప్రశాంత్, అరుణ్‌లతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్ స్టాప్ వద్దకాదునా ఇష్టం వచ్చిన చోట బస్ ఆపుతా

### అవసరం ఐతే బస్ ఎక్కండి లేదంటే లేదు

### మీరు ఎవ్వరికైనా చెప్పుకోండి.

### డ్రైవర్ రామచందర్ నాయక్

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలం వన్పల్లి రూట్ న ప్రతి రోజు నడిచే సిరిసిల్ల బస్ డిపోకు చెందిన ఆర్ టి సి బస్ డ్రైవర్ రామచంద్రం నాయక్ బస్ స్టాప్ వద్ద ప్రయాణికులు బస్ ఆపమన్నా చోట ఆపకుండా తనకు ఇష్టం వచ్చిన చోట కొంత దూరం వెళ్ళాక బస్ ఆపడంతో ప్రయాణికులు చాల ఇబ్బందులు పడుతున్నారని వీర్నపల్లి మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ విలేకరులకు ఇచ్చిన ఓ ప్రకటనలో అన్నారు ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ డ్రైవర్ రామచంద్రం నాయక్ బస్ ను స్టాప్ వద్ద ఆపకుండా ప్రశ్నించిన వారిని ఇష్టం వచ్చినట్లు దుర్భాషాలడుతూ మీ ఇష్టంతో నాకేంటి న ఇష్టం వచ్చినట్టు బస్ నడుపుతానని ఇష్టం ఉంటే బస్ ఎక్కండి లేదంటే లేదని ప్రయాణికులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు కార్యక్రమంలో గజ్జెల అశోక్, నాగారపు పోచయ్య, లంక రాజయ్య, దోమకొండ స్వామి, మల్యాల గోవర్ధన్, లింగంపల్లి ప్రశాంత్ తదితరులు ఉన్నారు

## ఘనంగా వీడ్కోలు వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకొని దేశ అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఎర్ర రామేశం పంతులు మెమోరియల్ ట్రస్టు వారు కళాశాలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారు. అంతే కాకుండా జనరేటివ్ ఏఐపై నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో భాగంగా పోస్టర్ ప్రజెంటేషన్, రంగోలి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మూడో సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. వీడ్కోలు పురస్కరించుకొని విద్యార్థుల సంస్కృతిక నృత్యాలు, స్కిట్స్ లు ఆటపాటలు పలువురిని అలరించారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఘవరెడ్డి పేట.. రాఘవరెడ్డి పేట అంటూ 35ఏళ్లు పిలిచిన జీపు డ్రైవర్ గొంతు మూగబోయింది.

### వడదెబ్బ తాకి.. డ్రైవర్ మృతి..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

జమ్మికుంట పట్టణంలో గత 35 సంవత్స రాలుగా జీపు డ్రైవర్‌గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్న డ్రైవర్ వెంకటేశ్వర్లు శుక్రవారం వడదెబ్బ తాకి మృతి చెందిన సంఘటన ఇటు జమ్మికుంట, అటు రాఘవరెడ్డిపేట గ్రామంలో విషాదం నింపింది. 18ఏళ్ల వయస్సు నుండి జీప్ డ్రైవర్‌గా డ్రైవింగ్ నేర్చుకుని, జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి రైలు దిగిన ప్రయాణికులను తన జీపులో ఎక్కించుకోవడానికి ఆ రాఘవరెడ్డిపేట.. రాఘవరెడ్డిపేట అంటూ పిలుస్తూ, తన జీపులో ఎక్కించుకుని, జీవనాన్ని గడుపుతున్న వెంకటేశ్వర్లు ఆ పిలుపులేక రైల్వేస్టేషన్, వావిలాల అడ్డా ఒక్కసారిగా మూగబోయింది. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న ఒల్లాల వెంకన్న (వెంకటేశ్వర్లు) వడదెబ్బ సోకి మృత్యువాత పడ్డాడు. వెంకన్నకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మంచికి మారుపేరుగా జీవించిన జీపుల వెంకన్న మూడు రోజుల జమ్మికుంట ప్రాంతంలో



కొడుతున్న ఎండలకు వెంకన్న ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఎండదెబ్బ తాకి మృతి చెందిన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుందని అది వెంకన్న కుటుంబానికి వర్తింపచేయాలని వారు కోరారు. ఒక్కసారిగా వెంకన్న మృతి చెందడంతో ఆయన తోటి జీపు డ్రైవర్లు జీపులను పక్కనపెట్టి ఆయనకు సంతాపం తెలిపారు. రాఘవరెడ్డిపేటలో డ్రైవర్ వెంకన్న మృతి చెందాడన్న వార్త గ్రామప్రజలను కంటతడి పెట్టించింది.

## మే డే స్ఫూర్తితో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ముత్యం రావు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మే డే స్ఫూర్తితో యావత్ శ్రామిక వర్గం విజయవంతం చేయాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ముత్యంరావు పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మున్సిపల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం 16 గంటల పని విధానం ఉండేదని, దానిని తగ్గించేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం కార్మికులు త్యాగం చేశారని తెలిపారు. ఆ ఉద్యమ ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని కార్మిక లోకం సాధించుకోగలిగిందని, కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని అణిచివేసి మేడే రాకముందు ఉన్నటువంటి దుర్మార్గపు రోజుల్లోకి తీసుకుపోయే విధంగా తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. అందులో భాగంగానే పోరాటాలతో, త్యాగాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపొందించింది కానీ కార్మిక వర్గం చేసిన పోరాటాల వల్ల గత ఐదు సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయలేక పోతుంది కానీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చి తమ శ్రేయోభిలాష్కులెన బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు లాభాలు కల్పించాలని కుట్రపన్నుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, పెట్టుబడిదారి అనుకూల, కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగాను, ప్రత్యేకించి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ప్రజల ఆస్తులను ప్రైవేటు పరం చేయరాదని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలని లక్ష ్యంతో దేశంలోని 11 జాతీయ కార్మిక సంఘాలు వివిధ రంగాల స్వాతంత్రం ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశ రాజ్యాంగ సమస్యల పరిష్కారానికై నిర్వహించే ఈ సమ్మెను మేడే అమరుల స్ఫూర్తితో జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వై.యాకయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మహేశ్వరి, సిఐటియు గోదావరిఖని పట్టణ కన్వీనర్ సారయ్య మున్సిపల్ నాయకులు కిషన్ నాయక్, రాధాకృష్ణ, సారయ్య, రవి, సంతోష్, వెంకటస్వామి, ప్రశాంత్, నాగమణి, సమ్మక్క, రామలక్షి ్మ, బండి లక్షి ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

వేసవి సెలవులలో సెక్టార్ 2 సింగరేణి పాఠశాలలో 8, 9, 10వ తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 28 నుంచి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ డి.కిరణ్ బాబు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు సింగరేణి పాఠశాల సెక్టార్ 2 ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలును 9849772512 ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## ఎండ తీవ్రత దృష్ట్యా పోలీసులు తగిన జాగ్రత్తలు పాటించాలి

**పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రత దృష్ట్యా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం నిత్యం ఎండలో పని చేసే ట్రాఫిక్ పోలీసులు తగిన జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ సూచించారు. పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ సిబ్బందికి శుక్రవారం ఆయన సన్ గ్లాసెస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండుటెండలో సైతం ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఎండదెబ్బ నుంచి తమను తాము కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తను పాటించాలని సూచించారు.

## ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం

జూలపల్లి, ప్రభాతవార్త:




జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా, జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని హెల్త్ వెల్నెస్ సెంటర్లలో ని గ్రామాల పరిధిలో డ్రై డే తో పాటు మలేరియా నిర్మూలన పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గ్రామాల్లో, ఇంటి పరిసరాల్లో నీటి నిలువలను లేకుండా చూసుకోవాలని, దోమలు వృద్ధిని అరికట్టాలని, తద్వారా కీటక జనిత వ్యాధులని నివారించడం సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్, ఆయా కేంద్రాల ఎం ఎల్ హెచ్పిలు, ఏఎన్‌ఎం లు, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ జిఎం సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో ఆర్జీ 1 ఇన్‌ఛార్జి జిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన కార్పొరేట్ జిఎం పర్చేజ్ మల్లెల సుబ్బా రావు ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పి ఏరియాల జిఎంలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కొనుగోలు విధానాల పరిశీలన అంశంపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న కార్పొరేట్ జిఎం మల్లెల సుబ్బారావును పూలమాలలు, శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు. సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవీ విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1, 2, 3 జిఎంలు వెంకట రమణ, అడ్రియాల జిఎం నాగేశ్వర్ రావు, క్వాలిటీ జిఎం ఓబెద్య, రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, జిడికె 11 గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ డివి.రావు, ఇతర అధికారులు బీమా, ధనలక్షి ్మ బాయి తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తిని మహేష్ కుటుంబానికి సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌పి, ఎస్‌ఎంఎస్ ప్లాంట్‌లను సందర్శించిన కార్పొరేట్ స్టోర్స్ జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని సిహెచ్‌పి, ఎస్‌ఎంఎస్ ప్లాంట్‌లను కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా శుక్రవారం సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్‌లలో యంత్రాల విడిభాగాల నిర్వహణ విధానం, మెటీరియల్ అఫ్ కీపింగ్ లాంటి విషయాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ఫిట్ స్టోర్స్, ఎస్‌ఎంఎస్ ప్లాంట్‌లోని ట్రక్ వాహనాల పని తీరును పరిశీలించారు. స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంటరీ తగ్గించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వైవి.శేఖర్ బాబు, కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ భాస్కర్, ఎస్‌ఎంఎస్ ప్లాంట్ మెనేజర్ పి.శరవణన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు అనూహ్య స్పందన

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కు అనూహ్య స్పందన లభించింది. జాబ్ మేళాలో 100 మంది నిరుద్యోగులు పాల్గొనగా, 5 కంపెనీల నుండి హెచ్‌ఆర్ లు పాల్గొన్నారు. 50 మంది విద్యార్థులు వివిధ రకాల ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. వారికి జాబ్ పత్రాలు అందించారు. శ్రీవాణి కళాశాలల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలోని నిరుద్యోగులకు మా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలకు అవకాశాలు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారు కమలాకర్, బాలసాని శ్రీనివాస్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు శివ, ప్లేస్మెంట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

పెద్దపల్లి ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ..10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష ్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని . ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 82 మంది కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ లబ్ధిదారులకు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందించారుఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, జగదీశ్వరరావు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి మండలం మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యార్థుల మార్కుల ప్రభంజనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:






ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా కేంద్రానికి చెందిన గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం బైపిసి విద్యార్థిని సాన మెహవీన్‌కి 436/40 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. రాణియా షిఫా 427/440, బి.వంశిక 420/440 మార్కులను సాధించింది. అదేవిధంగా ఎంపిసిలో కే.అనుశ్రీకి 464/470 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. శ్రీ హర్షిని 457/470, వందన 455/470 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హిద్య 974/1000 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో స్పందన 962/1000 సాధించారు. వీటితోపాటు ఎంపీసీలో బి.అజయ్ 966 /1000, మేకల ఉమా 942/1000, టి.వెంకట సాయి 932/1000 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు.

## కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వ నిర్ణయాలు

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



అత్యంత వెనకబడిన వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, స్వయం ఉపాధికి రుణాలను అందిస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక భిన్నంగా వ్యవహరిస్తున్నదని, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు సంగతి అటుంచితే ఉన్న వాటిని నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ వివక్ష చూపుతున్నారని!! ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రస్తుతం మొదలుపెట్టిన రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో కార్పొరేషన్ల ఉనికే ప్రశ్నార్థకంగా మారనున్నదని, కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై 10 లక్షల వరకు రుణ సదుపాయం ఉండగా, ఆ పరిమితిని రూ.4 లక్షలకే పరిమితం చేసి ద్రోహం తలపెట్టిందని, ఎస్సీల పట్ల వివక్ష చూపుతున్నారని అన్నారు. పేరుకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసినా చైర్మన్లను ఇంకా నియమించలేదని, సబ్సిడీ రుణ పరిమితిలోనూ కుదింపు రాజీవ్ యువ వికాసం పథకం పేరిట ఆయా సామాజికవర్గాలకు కాంగ్రెస్ సర్కారు మరో నమ్మకద్రోహాన్ని తలపెట్టిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎస్సి కార్పొరేషన్‌లో అర్హులైన వారికి పథకం అప్రూవల్ అయినవారికి తొలగించడం ఏమిటి అని, వారికి పథకాన్ని!! అందేలా చూడాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు స్పందించాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఇక రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుదారుల ఇంటర్వ్యూల కొరకు వస్తున్న లబ్ధిదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, తీవ్రమైన ఎండల మండుతున్న వేల కనీసం కులర్లు, ఫ్యాన్లు, మంచినీళ్లు కూడా ఇవ్వని నగర పాలక అధికారులపై లబ్ధిదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరు అయితే సోమ్మసిల్లీ సోయారని, ఎవరికైనా ఏమైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని దినేష్ అధికారులను ప్రశ్నించారు.

## వర్షాకాలం వచ్చేలోగా ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు

**సింగరేణి డైరెక్టర్ పిపి అండ్ పా కె.వెంకటేశ్వర్లు**

**ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



వర్షాకాలం వచ్చేలోగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, యంత్రాల పూర్తి పని గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు సూచించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి3 ప్రాజెక్టను సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు ఏరియా జిఎం బి.వెంకటయ్యతో కలిసి శుక్రవారం సందర్శించారు. ముందుగా ఓసిపి3 కృషి భవన్‌లో ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం నందు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి గనికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు, ఓవర్ బర్డన్ లక్ష్యాలు అడిగి తెలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డన్ తొలగింపు, పని స్థలాలలో యంత్రాల వినియోగం పెంచుకోవాలని తదితర విషయాలను అధికారులకు సూచించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉద్యోగులకు అందిస్తున్న క్యాంటిన్ సదుపాయాలను పరిశీలించి, స్వయంగా అధికారులతో, ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. అలాగే ఓసిపి 3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, క్వారీలోకి దిగి డ్రాగ్ లైన్, కోల్ బెంచ్, ఆర్విఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డెన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. అనంతరం సిహెచ్‌పి నుంచి బొగ్గు రవాణా విషయాలను తెలుసుకున్నారు. అలాగే వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు తగు జాగ్రతలు తీసుకోవాలని, మంచి నీరు, మజ్జిగ తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావ్, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సిఎంఓఎఐ ప్రతినిధి నర్సింహులు, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఓసిపి 3 మేనేజర్ భారత్ కుమార్, డిజిఎం విజయ్ కుమార్, సిహెచ్‌పి ఇన్‌చార్జ్ సదానందం, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో 139వ మేడే పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పని గంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు, తూళ్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో రాజీవ్ యువ వికాస్ పథకానికి ఇంటర్వ్యూలు

చందుర్తి ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండలంలో సనుగుల, దేవుని తండా, రామారావు పల్లె, ఎనగల్ గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు, దేవుని తండా లో 38 మంది దరఖాస్తు చేసుకోగా 28 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు, అలాగే సనుగుల ల గ్రామంలో 74 మందికి 66 మంది,ఎన్గల్ గ్రామంలో 114 మందికి 71 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు, రామారావు పల్లె గ్రామంలో 37 మందికి29 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు,వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఆ పథకానికి సంబంధించి నైపుణ్యం పై ఇంటర్వ్యూ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రదీప్, రుద్రంగి,మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు,మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:



కాశ్మీర్లోని పెహల్గం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షి స్తూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి క్యాండిల్ లో వెలిగించి మోనం పాటించారు.అహల్గం లో టెర్రర్ ఎటాక్ ను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి గృహం వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు.అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చంద్రమోళి అనంతరెడ్డి కోటేశ్వర్, సదాన0దం, శివ ప్రసాద్,, మల్లేశ్, కొండాల్, వెంకట్ రాజం మధుకర్, మల్లేష్, రమేష్, అశోక్,సురేష్. రాజేశ్వరరావు, అజయ్, ప్రభాకర్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారులు మద్దతు తెలిపారు.

## పహాల్గాం మృతులకు ఘన నివాళులు ,కొవ్వొత్తులతో ర్యాలీ

**ఖబర్దార్ పాకిస్తాన్ అంటూ నినాదాలు.**

ఓదెల ప్రభాతవార్త:



కశ్మీర్‌లోని పహల్గాం కు విహారయాత్రకు వెళ్లిన భారతీయులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని ఈ దుచ్చర్యను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దపల్లి జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) అనుబంధ సంస్థ జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో పాత్రికేయుల ఆధ్వర్యంలో పాత్రికేయుల బృందం తో పాటు స్థానిక, ప్రజలు రాజకీయ పక్ష నాయకులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు ఈ ఘటనను నిరసన తెలుపుతూ కొవ్వొత్తులతో ర్యాలీ తీసి మృతులకు ఘన నివాళులు అర్పించారు పలువురు మాట్లాడుతూ ఉగ్రవాద కార్యక్రమాలను అడ్డుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ఏ మంచి నిర్ణయానికైనా తాము స్వాగతిస్తామని, ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఖబర్దార్ పాకిస్తాన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టు సంఘం ప్రతినిధులు ముత్యాల నర్సయ్య,బాలసాని శ్రీనివాస్,మృతుంజయం, దాసరి రమేష్, చెరుకు శంకరయ్య లతోపాటు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, మేర శంకరయ్య, కర్ర శ్రీనివాస్ రెడ్డి,కర్కా మోహనరెడ్డి, గుండేటి రాహుల్, తుమ్మల మధుకర్, తోట గట్టయ్య, పల్లపు సదయ్య,మాటూరి లక్సయ్య, పిట్టల శ్రీనివాస్, తోట్ల ఉదయ్ కిరణ్, జంగా కనుకయ్య, ఇదా అజయ్, అటెపెల్లి విజేందర్,వేల్పుల రమేష్,లతోపాటు పలువురు పాల్గొన్నారు

## బెదిరింపులకు పాల్పడిన ఇద్దరి పై కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త:

బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాటిపెల్లి రాజిరెడ్డికి చెందిన కొంత భూమి సర్వే కొలతల్లో భాగంగా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన గుండెకర్ల తిరుపతి కి సంబంధించిన భూమిలో అదనంగా ఉన్నట్లు సర్వేయర్ నిర్ధారించారు. నిద్దరించిన భూమికి హద్దుకనీలను ఏర్పాటు చేయగ భూమి విషయంలో వివాదం నెలకొంది.హద్దు కనీల తొలగించి చంపేస్తామని బెదిరింపులకు పాల్పడిన ఎన్గల్ గ్రామానికి చెందిన గుండెకర్ల తిరుపతి, గుండెకర్ల విజయ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**భూభారతి అవగాహన చట్టంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో నూతన అర్ వో ఆర్ చట్టం 2025 భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. భూభారతి అవగాహన సదస్సు అనంతరం మండలానికి చెందిన 20మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువగల చెక్కులను,7 గురు ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ్మ పథకం ద్వారా మంజూరైన 7 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, కేడీ సీసీ జిల్లా మెంబర్ రామచంద్రరావు, పాక్స్ చైర్మన్ నవీన్ రావు,ఎమ్మార్వో ముంతాజిబుద్ధిన్, ఎంపీడీవో లచ్చులు, ఆర్ ఐ లు శ్రీనివాస్, రాహుల్, డిటి శ్రీనివాస్,అధికారులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి మార్కెట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

4శాతం మాత్రమే కమిషన్ కట్ చేయాలి
ప్రతి రైతుకు తక్ పట్టి అందజేయాలి
నిబంధనలు ప్రకారమే మామిడి కాయలు కొనుగోలు చేయాలి
రైతులను ఇబ్బందులు పెట్టవద్దు
జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మామిడి మార్కెట్లో రైతులను ఏ లాంటి ఇబ్బందులు పెట్టకుండా వ్యాపారులు మామిడికాయలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల మామిడి మార్కెట్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గురువారం రాత్రి సందర్శించారు. . ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు రైతులతో మాట్లాడి గతంలో పంటల సాగు విధానం, ప్రస్తుతం ఎంత విస్తీర్ణంలో మామిడి పంట వేశారు, అంతర్ పంటల సాగు, దిగుబడి విధానం, నీటి వనరుల లభ్యత వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం, అధిక దిగుబడికి తీసుకుంటున్న చర్యలు, మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా మాట్లాడుతూకమిషన్ ఏజెంట్ లు నిబంధన లు 4 శాతం మాత్రమే కమిషన్ వసూలు చేయాలనీ అన్నారు. మామిడికాయ కొనుగోలులో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని మార్కెట్ నిబంధన ప్రకారం మామిడికాయ కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. మార్కెట్ ఏరియా లో ట్రాఫిక్. ఇబ్బంది లేకుండా తక్షణమే తగిన సిబ్బంది ని నియమించాలి అని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ మధుసూద న్ మేనేజర్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాల లో తేదీ 26.04.2025 శనివారం రోజున 33/11 కెవి లక్ష్మీ ్మపూర్ సబ్స్టేషన్ లో బే ఎక్స్టెన్షన్ పనులు ఉన్నందువలన లక్ష్మీ ్మపూర్ సబ్ స్టేషన్ పరది లోని లక్ష్మీ ్మపూర్, జాబితపూర్, ధర్మారం తిమ్మాపూర్ గ్రామాల్లో ఉదయం 07.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున వినియోగదారులు సహకరించగలరు అని బి సుందర్ ఎ ఎ ఈ ఓ పి పొలస ఓ ప్రకటనలో తెలిపారు

# టిఆర్ఎస్ సభ విజయవంతం చేయాలి

**బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ..జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ . విలేకరుల సమావేశం నిర్వహించారుజమ్ము కాశ్మీర్ ఉగ్ర దాడుల్లో మరణించిన వారికి రెండు నిముషాలు మోనం పాటించి నివాళులు అర్పించడం జరిగినది....ఈ సందర్భంగాకల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ....ఈ నెల 27 నాడు చలో వరంగల్ బి ఆర్ యస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం జగిత్యాల జిల్లాలో అన్ని నియోజకవర్గల్లో ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని.. ప్రజలు, బి ఆర్ యస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని జగిత్యాల జిల్లా నుండి 20,000 (ఇరువై వేలు) మంది తరలి వెళ్తున్నామని..బస్సులు, కార్లు వాహనాలు సరిపోవడం లేదు..సర్దుబాటు చేసుకుంటున్నామని... కేసీఆర్ ను చూడటానికి ప్రజలు ఉత్సాహ కనబరుస్తున్నారని.. 15 నెలల దుర్మార్గపు పాలన.. ప్రపంచంలో ఏ రాష్ట్రంలో కూడా లేదు.. ఏ శాఖ మంత్రి కూడా దానికి న్యాయం చేయడం లేదని, పోలీస్ వారు నిమిత్త మాత్రులేనని, ప్రజలు, రైతులు ఈ ప్రభుత్వం పై విసిగి పోయారని ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ఎదురు చూస్తున్నారని, 27 నాడు బి ఆర్ యస్ జెండా ఆవిష్కరించి తరలి వెళ్లాలని దిశ నిర్దేశం చేశారు.. దావ వసంత సురేష్ మాట్లాడుతూ...25 వసంతాలు పూర్తి చేసుకొని 27 నాడు బి ఆర్ యస్ రజతోత్సవ సభ కోసం ప్రజలందరూ ఇంటి పార్టీ గా భావించి గులాబీ జెండా గుండెల్లో నింపుకున్నారని ప్రజలంతా బి ఆర్ యస్ రజతోత్సవ సభ కు రావడానికి మరియు బీడీ కార్మికులు స్వచ్ఛందగా దారి ఖర్చుల కోసం విరాళం ఇవ్వడం చూస్తూ ఉంటే కేసీఆర్ గారిపై ఎంతో అభిమానం చూపిస్తున్నారని, గ్రామ స్థాయి నుండి పట్టణం, మండలం, జగిత్యాల నియోజకవర్గంలో కుల సంఘాలను, వాకార్స్ అసోసియేషన్ కలిశామని, జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యల్ రమణ ,మాజీ మంత్రి రాజేశం గౌడ్ బి ఆర్ యస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శ్రేణులతో సమన్వయ చేసుకుంటూ సభ విజయవంతం కోసం జగిత్యాల నియోజకవర్గం నుండి 5000మంది తరలి వెళ్తున్నామని పేర్కొన్నారు.

# మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి ప్రమోదు
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో ర్యాలీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ప్రమోదు కోరారు.శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి డిఎమ్,హెచ్ ఓ ప్రమోద్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రమోదు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా నిర్మూలనకు సమాజంతో కలిసి మనం పని చేద్దామన్నారు.గ్రామాల్లో, ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి నిలువల్లో దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని ప్రభాకర్ తెలిపారు.దోమలు పుట్టకుండా, మనుషులను కుట్టకుండా చూసుకుంటే మలేరియాను తరిమికొట్టవచ్చని అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్,డాక్టర్. శ్రీలత, ఏఎన్ఎం లు మేరీ, మాదేశి శిరీషా,ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ఒక చారిత్రాత్మకం

భూభారతితో పేదల కు న్యాయం కాంగ్రెస్ పార్టీ
బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్

**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** భూ భారతి చట్టంతో పేద రైతులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత పాలకులు చేసిన తప్పిదాలతో ధరణి కారణంగా రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ఓఆర్ చట్టంతో సులభంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. రైతులు మోకాపై ఏళ్ల తరబడి ఉండి పట్టాదారు పాసుపుస్తకం పొందిన వారికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో పేద రైతులు భూ సమస్యలపై ఫిర్యాదు చేసిన వారికి న్యాయం చేయలేక నిస్సహంగా ఉండే పరిస్థితి వచ్చేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టంతో బాధితులకు సాయం చేసే అవకాశం లభించిందని వంగ రవి యాదవ్ పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజుల్నే రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం అందుతుందని పాత అర్జీలకు సాదా బైనామాలకు భూభారతితో పరిష్కార లభిస్తుందని ఆయన వివరించారు.

# నాంచారమ్మ జాతర పనులు ప్రారంభం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

నాంచారమ్మ దేవతను అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించు కోవాలని ములుగు జిల్లా ఆదివాసి తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రామంజపురం గ్రామ సమీపంలో గల నాంచారమ్మ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆదేశాల మేరకు నాంచారమ్మ జాతర ఏర్పాట్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి మాట్లాడుతూ.. 812 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయం జాతర మే 12న అంగరంగ వైభవంగా డప్పుచప్పులతో, బోనాలతో, శివసత్తులతో ఊరేగింపుగా అమ్మ వారి జాతర జరుగుతుందని, ఈ జాతరకు ఆదివాసి ఎరుకల కులస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతరకి రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పివో లను ఆహ్వా నిస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, బంగారయ్య, బాబు, ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి, కోశాధికారి సురేష్, సహాయ కార్యదర్శులు పరమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప మహా అద్భుతం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శుక్రవారం స్లోవేకియా దేశానికి చెందిన జాన్ ఓండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు వారికి అందించారు. అనంతరం టూరిజం గైడ్ విజయ్ ద్వారా ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రామప్ప కట్టడం చాలా అద్భుతమని, శిల్పాలు చాలా అందంగా ఉన్నాయని, ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని, రామప్ప చెరువు, ప్రకృతి అందాలు అమోఘమని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును తిలకించారు.

# మలేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ములుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ' 'ప్రపంచ మలేరియా దినోత్సవ "ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జెండా ఊపి ప్రారంభించినారు. ఈ ర్యాలీ జిల్లా ప్రధాన హాస్పటల్ ములుగు నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ మీటింగ్ వరకు, దోమల అంతం మన పంతం, దోమతెరలు వాడండి ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం!! డ్రైడేను పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, నీటి నిల్వ లపై మూతలు పెట్టుకోవాలని, మొదలగు నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వెంకటాపురం ( ములుగు) సిబ్బందితో ఏర్పాటుచేసిన మీటింగ్ ను ఉద్దేశించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకోవడం ప్రజలలో అవగాహన పెంపొం దించడం కొరకేనని," మలేరియా వ్యాధి అంతం అది మనతోనే సాధ్యం" అనే ఈ సంవత్సరం థీమ్ తో పనిచేయాలని,మలేరియా వ్యాధి నియంత్ర ణలో ప్రజలు భాగస్వాములు అయి నప్పుడే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చునని వైద్య ఆరోగ్యశాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా పనిచేసి, మలేరియా వ్యాధి వ్యాప్తిని మరియు మలేరియా వ్యాధిని నియంత్రించ వచ్చునని తెలిపారు.